నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
గ్రేటర్ హైదరాబాద్
శనివారం 1 నవంబర్ 2025 పేజీలు 9

# ఉక్కుమనిషి ' సర్దార్ వల్లభాయ్ పటేల్

## -బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : భారత తొలి ఉప ప్రధాని, భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా శుక్రవారం మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఎస్ పీ నగర్ లో గల ఆయన విగ్రహానికి బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కుమనిషి అని, ఈసందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. నిజాం మెడలు వంచి హైదరాబాద్ సం స్థానానికి విముక్తి కల్పించిన ధీరుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నారు. దేశంలో 550కి పైగా ఉన్న సంస్థానాలను విలీనం చేసిన ఐక్యతమూర్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సీనియర్ నేత జి.రామకృష్ణ, మల్కాజిగిరి డివిజన్ కార్పోరేటర్ శ్రవణ్ కుమార్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీని వాస్ ముదిరాజ్, జిల్లా కోశాధికారి జీడి బాలచం దర్ గౌడ్, సీనియర్ నాయకులు బక్క నాగ రాజు, ఎస్ పీ నగర్ కాలనీ సభ్యులు కేశెట్టి రాములు, లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు

# రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పులు పునఃసమీక్షించాలి

- దేశవ్యాప్త కుల గణన జరగాలి
- ఏపీలో కులగనన శుభపరిణామం
- దేశంలో బీసీల రాజకీయ శకం ప్రారంభం
- 50% సీలింగ్‌కు రాజ్యాంగ పరిమితి లేదు
- ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్లతో సీలింగ్ తొలగింది
- నవంబర్ 25 తర్వాత చలో ఢిల్లీ
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రిజర్వేషన్లు కల్పనకు 50 శాతంగా రాజ్యాంగ పరిమితి, సుప్రీం కోర్టులో చట్టం లేనందున తన తీర్పులను సుప్రీంకోర్టు పునః సమీక్షించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజల శ్రీనివాస్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు లు కోరారు. శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ అధ్యక్షతన బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారపు గణేష్ చారి, ఏపీ అధ్యక్షులు కేసన శంకర్రావు లతో కలిసి ఆయన మాట్లాడారు. దేశంలో బీసీల రాజకీయ శకం ప్రారంభమైందని అన్నారు.

మిగతా 2లో

## అంతర్జాతీయ స్థాయిలో

# గిరిజన క్రీడాకారులు రాణించాలి

## రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్-వాకిటి శ్రీహరి





సిటీబ్యూరో,మేజర్న్యూస్ః దేశంలోని తొలి జాతీయ గిరిజన కానోయ్ స్ప్రింట్ ఛాంపియన్‌షిప్ -2025లో తెలంగాణ రాష్ట్రంను విజేతగా నిలబెట్టి,రాష్ట్ర ప్రతిష్టను నిలబెట్టింది. దేశంలో తొలి సారిగా నిర్వహించిన జాతీయ గిరిజన కానోయ్ స్ప్రింట్ ఛాంపియన్‌షిప్ -2025లో తెలంగాణ రాష్ట్రం చరిత్ర సృష్టించింది. ఈ ఛాంపియన్‌షిప్ పోటీలో 30 బంగారు,40 వెండి,18 కాంస్య పతకాలు సాధించి,విజేతగా నిలిచింది. అస్సాం రాష్ట్రం రన్నరప్‌గా నిలిచింది. గిరిజన విద్యార్థులకోసం ప్రత్యేకంగా నిర్వహించిన ఈ జాతీయ స్థాయి పోటీని గిరిజన సాంస్కృతిక పరిశోధన,శిక్షణ సంస్థ ,తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ,భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖల సంయుక్తంగా నిర్వహించాయి. ఈ పోటీలో దేశంలోని 10 రాష్ట్రాల క్రీడాకారులు,200 మీటర్లు,500 మీటర్ల దూరంలో పురుషులు,మహిళలు,16 ఏళ్ళలోపు,

మిగతా 2లో

PURVI
GOLD • DIAMOND • SILVER
WHERE AFFORDABILITY MEETS LUXURY
GRAND OPENING @ KPHB On Nov 1st
INAUGURAL OFFERS
*OFFER VALID FROM NOV 1ST - NOV 9TH
FREE GOLD COIN (22 KT 500mg)
Shop & For Every 3 Lakhs, Get a Gold Coin Free
FREE SILVER COIN (5 grams)
Follow Purvi Instagram Page, Visit our Store and Get a Silver Coin Free
(Offer valid for first 1000 people within first 3 days)
BORN FROM THE GOLDEN LEGACY OF MUKUNDA JEWELLERY
H.No: 15-24-297-/MIG-1, Phase 1, Road No: 4, KPHB Colony, Kukatpally - 500072
040 2899 9999, 83670 55055, 81429 81529
*T&C Apply

సూర్య
www.suryaa.com

1 - 11 - 2025 శనివారం

# హైదరాబాద్ ప్రెస్ క్లబ్ నూతన పాలకమండలి బాధ్యతలు స్వీకరణ

## "ప్రెస్ క్లబ్‌ను ఫ్యామిలీ క్లబ్‌గా తీర్చిదిద్దుతాం" - కొత్త కార్యవర్గం హామీ




సోమాజిగూడ/మేజర్ న్యూస్: హైదరాబాద్ ప్రెస్ క్లబ్ 2025%-%2027 నూతన కార్యవర్గం శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ ఆవరణలో నిరాడంబరంగా బాధ్యతలు స్వీకరించింది. గత ఆదివారం జరిగిన ఎన్నికల్లో ఫ్రెండ్స్ ప్యానెల్ ఘన విజయం సాధించింది. కొత్త పాలకమండలిలో అధ్యక్షుడు ఎస్. విజయ్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల, ఉపాధ్యక్షులుగా అరుణ అత్తలూరి, ఏ. రాజేష్, జాయింట్ సెక్రటరీలుగా చిలుకూరి హరి ప్రసాద్, బాబురావు. వి, ట్రెజరర్‌గా రమేష్ వైట్ల బాధ్యతలు చేపట్టారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎస్. ఉమాదేవి, మర్యాద రమాదేవి, రాజేశ్వరి కళ్యాణం, శంకర్ శిగ, కస్తూరి శ్రీనివాస్, నాగరాజు వనం, శ్రీనివాస రెడ్డి, రచన ముడింబి, అశోక్ దయ్యాల, సత్యనారాయణ అలియాస్ సత్తిబాబు, అమిత్ భట్టు బాధ్యతలు స్వీకరించారు. ఏపీ ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్, సీనియర్ పాత్రికేయుడు దేవులపల్లి అమర్ సమక్షంలో పాత పాలకమండలి మినిట్స్ బుక్కు నూతన కమిటీకి అందజేసింది. ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కొండ శ్రీనివాస్ ఎన్నికైన సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు. తెలుగు రాష్ట్రాలలో ప్రతిష్టాత్మక క్లబ్‌గా పేరుగాంచిన హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం కోసం కృషి చేయాలని సీనియర్ జర్నలిస్టులు నూతన పాలకమండలికి సూచించారు. తమపై విశ్వాసంతో ఓటు వేసి గెలిపించిన సభ్యుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, ఎన్నికల తర్వాత అన్ని ప్యానల్స్‌ను కలుపుకొని సమిష్టిగా ముందుకు సాగుతామని నూతన పాలకమండలి హామీ ఇచ్చింది. ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షుడు ఎల్. వేణుగోపాల్ నాయుడు, ప్రధాన కార్యదర్శి ఆర్. రవికాంత్ రెడ్డి తమ బాధ్యతలను కొత్త కమిటీకి అధికారికంగా అప్పగించారు. ఆరు దశాబ్దాల చరిత్ర గల హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌ను ఫ్యామిలీ క్లబ్‌గా మార్చి సభ్యుల సంక్షేమం కోసం నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని, నవంబర్‌లో ఫ్యామిలీ గెట్‌టుగెదర్ నిర్వహించనున్నట్లు నూతన పాలకమండలి ప్రకటించింది. ఈ కార్యక్రమానికి టి యు డబ్ల్యూ జే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు సురేందర్, జనం సాక్షి అధినేత రెహమాన్, సీనియర్ పాత్రికేయులు సీ.జీ.కే. మూర్తి, బి. కిరణ్, హాష్మీ తదితరులు హాజరయ్యారు.

## నగరంనుంచి బయలుదేరిన అయ్యప్ప స్వాములు కర్ణాటకలోని భాగేపల్లి రోడ్ చౌరస్తాలోగల శివాలయంలో బసచేసిన స్వాములు






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః దివ్యజ్యోతి ఆడియో వీడియో శబరిమల మహా పాదయాత్ర కార్యక్రమం స్వర్గీయ డి. వేణుగోపాల్ గురుస్వామి ఆశీస్సులతో మహా పాదయాత్ర నానక్‌రాంగూడలోని శ్రీ రంగనాథస్వామి దేవాలయంనుంచి ఈనెల 15వ తేదిన ఉదయం 7.00 గంటలకు పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్ర కార్యక్రమాన్ని గురుస్వాములు ముత్యంరెడ్డి గురుస్వామి, పెట్రోల్ రాజు గురుస్వామిల ఆధ్వర్యంలో ప్రారంభం అయిన ఈ పాదయాత్ర తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహంద్దు ప్రాంతాలనుంచి కొనసాగుతూ,అక్టోబరు,31వ తేది శుక్రవారం రోజున కర్ణాటక రాష్ట్రంలోని భాగేపల్లి రోడ్ చౌరస్తాలోగల శివాలయంకు చేరింది. ఈ మహా పాదయాత్రలో వందకుపైగా గురు స్వాములు ఇతర స్వాములు పాదయాత్రలో భాగస్వామ్యులయ్యారు. 38 రోజులపాటు కొనసాగే శబరిమల మహా పాదయాత్ర శుక్రవారం కర్ణాటక భాగేపల్లి రోడ్ చౌరస్తాలోగల శివాలయంవద్దకు చేరుకున్నట్లు ప్రతి రోజు పగలు,రాత్రి కల్పి 30 నుంచి 40 కిలో మీటర్లలోపు పాదయాత్రను చేపడుతున్నట్లు గురుస్వాములు ముత్యంరెడ్డి గురుస్వామి,పెట్రోల్ రాజు గురుస్వామిల పేర్కొన్నారు. దారి పోడవున స్థానికులు,అయ్యప్ప స్వాములు తమ పాదయాత్రలో పాల్గొన్న గురుస్వాములకు,అయ్యప్ప స్వాములకు ఘన స్వాగతం పలికి,తమవంతు సేవలు అందిస్తున్నారని వారు చెప్పారు.

# రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పులు పున:సమీక్షించాలి

**మొదటి పేజి తరువాయి :** దేశ సమగ్రత కులగణనతో దెబ్బతింటున్న బిజెపి పార్టీ మెడలను తమ ఉద్యమాలతో వంచామని వెల్లడించారు. ఢిల్లీ కేంద్రంగా జరిపిన తమ ఉద్యమాలతోనే బిజెపి దిగి వచ్చిందని చెప్పారు. 2027 వరకు దేశంలో సమగ్ర కుల గణన చేస్తామని కేంద్ర క్యాబినెట్, హెూం మంత్రి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఏపీ సీఎం చంద్రబాబు సైతం తెలంగాణ తరహాలో కుల గణన చేపడుతామనడం శుభ పరిణామంగా సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కట్టు కథలను తాము వినమని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కల్పనతోనే రిజర్వేషన్లు 60 శాతానికి చేరిన విషయాన్ని పాలకులు గుర్తించాలని హెచ్చరించారు. ప్రధాని మోడీ కల్పించుకొని 50 శాతం సీలింగును ఎత్తివేయాలని చెప్పారు. కేంద్ర , రాష్ట్ర బడ్జెట్లలో బీసీల వాటా తేల్చాలని, మహిళా బిల్లులో బీసీ మహిళల ప్రత్యేక కోటాను ఏర్పాటు చేయాలని అన్నారు. ఇకపై ఢిల్లీ కోటపై తమ ఉద్యమ భేరి మోగిస్తామని అన్నారు. ఈనెల 25 తర్వాత పార్లమెంటు ముట్టడి, ప్రధాని, కేంద్ర మంత్రుల ఇండ్ల ముట్టడిలు జరుగుతాయని అన్నారు. 300 మంది ఎంపీలను కలిగిన ఇండియా కూటమి రాహుల్, కార్గే నాయకత్వంలో పార్లమెంటులో బీసీల కోసం కొట్లాడాలని విజ్ఞప్తి చేశారు. బీసీల డిమాండ్లపై తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్ , గోవా ,చత్తీస్గడ్, హర్యానా, యూపీ , బీహార్, తమిళనాడు రాష్ట్రాలలో అనేక సమావేశాలు నిర్వహించామని అన్నారు. అవసరమైతే బీసీ డిమాండ్లపై కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశవ్యాప్తంగా బస్సు యాత్ర చేపట్టి తమ ఆకాంక్షలను ఢిల్లీకి వినిపిస్తామని శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యాం కూర, బీసీ కుల సంఘాల జేఏసీ కోఆర్డినేటర్ శేఖర్ సగర, వడ్డెర సంఘం అధ్యక్షుడు పిట్ల శ్రీధర్, బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఈడిగ శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు నరసింహ నాయక్, నాయకులు గూడూరు భాస్కర్ మేరు, నరసింహ చారి, యామ మురళి, ఆరూరు వెంకటేశ్వర్లు ,మధు యాదవ్, వీరభద్ర చారి, శ్రీనివాస్ చారి ,అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ స్థాయిలో గిరిజన క్రీడాకారులు రాణించాలి

**మొదటి పేజి తరువాయి :** 16 ఏళ్లు పైబడిన వయస్సు విభాగాల్లో కానోయ్ కయాక విభాగాల్లో పోటీలు జరిగాయి. ఈ ఛాంపియన్‌షిప్ ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి,రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరయి,విజేతలను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ దేశంలో తొలి జాతీయ గిరిజన కానోయ్ స్ప్రింట్ ఛాంపియన్‌షిప్‌కి ఆతిథ్యం ఇవ్వడం తెలంగాణ రాష్ట్రానికే ఎంతో గర్వకారణమన్నారు. ఇది సమగ్ర క్రీడాభివృద్ధికి రాష్ట్రం కట్టుబడి ఉందనడానికి తగిన నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త క్రీడా విధాన రూపకల్పన చేస్తోందని, గ్రామీణ,గిరిజన ప్రాంతాల్లో ఉన్న ప్రతిభావంతులైన యువతను గుర్తించి,ప్రోత్సహించి,అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్ళే ప్రయత్నం చేస్తుందన్నారు. భారతదేశం గత ఒలింపిక్స్‌లో 6 పతకాలు సాధించగా, తెలంగాణకంటే చిన్న దేశమైన దక్షిణ కొరియా 32 పతకాలు సాధించిందన్నారు. క్రికెటర్ మహ్మద్ సిరాజ్,బాక్సర్ నిఖత్ జరీన్‌లను ,ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా డిఎస్పీ హోదాలతో ఘనంగా సత్కరించిందన్నారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రసంగిస్తూ ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించినందుకు ఎంతో సంతోషంగా ఉందని, గిరిజన యువతను క్రీడలద్వారా శక్తివంతం చేయడంలో గిరిజన సాంస్కృతిక పరిశోధన,శిక్షణ సంస్థ చేసిన కృషి ఎంతో అభినందనీయమన్నారు. విజేతలు పాల్గొన్న క్రీడాకారులు,కోచ్‌లు,నిర్వాహకులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను,ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డా. వి. సముజ్వాలా,డైరెక్టర్ సర్వేష్‌రెడ్డి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కోటాజీ,రామకృష్ణ, కోచ్‌లు,ఉద్యోగులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్‌లో రన్ ఫర్ యూనిటీ ప్రోగ్రాం




హయత్ నగర్, మేజర్ న్యూస్: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని హయత్ నగర్ పోలీసుల ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ ప్రోగ్రామ్ని నిర్వహించారు. కార్యక్రమంలో వనస్థలిపురం ఏసీబీ ముఖ్యఅతిథిగా హయత్ నగర్ సీఐ పల్సర్ నాగరాజుగౌడ్ ఎస్సై వెంకట్ రెడ్డి ఎస్సై లక్ష్మీ నారాయణ ఎస్ఐ అరుణ్ ఎస్సై రాజేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ లోని కామినేని హాస్పిటల్ ఎదురుగా ఉన్న ఫ్లైఓవర్ కింద ఓ గుర్తు తెలియని మృతదేహం కనిపించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఉదయం పెట్రోల్ మొబైల్ కు 100 డయల్ ద్వారా కామినేని ఆసుపత్రి వద్ద ఉన్న ఫ్లైఓవర్ కింద ఓ వ్యక్తి కదలకుండా పడి ఉన్నాడని కాల్ వచ్చింది. దీంతో పోలీసు సిబ్బంది అక్కడికి వెళ్లి చూడగా ఎలాంటి స్పందన లేకపోవడంతో వారు 108 కు ఫోన్ చేసి పిలిపించారు. 108 సిబ్బంది సదరు వ్యక్తిని చెక్ చేసి అప్పటికే చనిపోయినట్లు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి వద్ద ఎలాంటి ఆధారాలు లేవని, ఒంటిపై బ్లూ, రెడ్ కలర్ లైన్ల షర్టు, మెరూన్ కలర్ లుంగీ ధరించి ఉన్నాడని తెలిపారు. అతడు లేబర్ లేదా బిక్షాటన చేస్తూ ఉండవచ్చు అని ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## పోలీసుల ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ



హయత్ నగర్, మేజర్ న్యూస్: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం హయత్ నగర్ పోలీసులు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. సిఐ నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీ పోలీస్ స్టేషన్ నుంచి రాఘవేంద్ర హెూటల్ మీదుగా తిరిగి పిఎస్ కు చేరుకున్నది. ఈ సందర్భంగా పోలీసు అమరవీరులకు నివాళులర్పించారు.

### స్టాలిన్ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం

**కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్**



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోనీ స్టాలిన్ నగర్ కాలనీలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై స్థానిక నాయకులు, కాలనీవాసులతో కలసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కాలనీలో పర్యటించి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ కాలనీలో సమస్యలను తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని, స్టాలిన్ నగర్ కాలనీలో తలెత్తిన సమస్యలను స్వయంగా వెళ్లి పర్యటించి పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందన్నారు. కొన్ని సమస్యలు అక్కడ్కడే పరిష్కరించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో స్టాలిన్ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను విడతల వారిగా త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. డ్రైనేజీ, మంజీరా మంచినీటి వసతులను మెరుగుపరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ నాయక్, స్టాలిన్ నగర్ కాలనీ అధ్యక్షుడు వెంకటేష్, స్థానిక నాయకులు హనుమంతరావు, మోహిన్, నరేష్, శ్యామల, రఘు, శ్రీను , నర్సప్ప, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

**మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి**



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మండల విద్యాధికారి వెంకటయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.భారతదేశ తొలి ఉప ప్రధాని,హోమ్ శాఖ మంత్రి భారతదేశపు ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రముఖ స్వాతంత్ర్య యోధుడిగానే కాకుండా స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతదేశంలో విలీనం కావడానికి కృషి చేసిన వ్యక్తిగా పేరుగాంచారని అన్నారు.ఆపరేషన్ పోలో ద్వారా సైనిక చర్యను చేపట్టి హైదరాబాద్ సంస్థానాన్ని స్వాధీనం చేసుకొని తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగించారు అన్నారు. అనంతరం పేదల పెన్నిధి బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతియైన ఇందిరాగాంధీ అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షురాలిగా, కేంద్ర మంత్రిగా, ప్రధానమంత్రిగా అలీన దేశాల అధ్యక్షురాలిగా ఈ దేశానికి అలీన దేశాలకు విశేష మైన సేవలు అందించారు " అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి, ప్రేమ్ సింగ్, కృష్ణ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వెంకట రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# లంకల దీపక్ రెడ్డికి మద్దతుగా రవికుమార్ యాదవ్ ఇంటింటి ప్రచారం

**ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,బీజేపీ శ్రేణులు**






గచ్చిబౌలి,మేజర్ న్యూస్ :జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచార కార్యక్రమంలో భాగంగా షేక్ పేట్ డివిజన్ ఓయూ కాలనీలో రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి , బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలనలో ఏర్పడిన అధికార పరాజితాలు, మజ్లిస్‌తో అనైతిక సంబంధాలు, అవినీతి మీద తీవ్రంగా విమర్శించారు. బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివసింగ్ రాందీన్, సీనియర్ నాయకులు వసంత కుమార్ యాదవ్, అనిల్ గౌడ్, స్వామి గౌడ్, నరేందర్ యాదవ్, నరసింహ రాజు, వరలక్ష్మి, ధీరజ్, అన్సారీ, దినేష్ యాదవ్, రాఘవేంద్ర, మోహన్ రెడ్డి, దుర్గారావ్, బబ్లూ సింగ్, గణేష్ ముదిరాజ్, విజయ్, మహేష్ , స్థానిక బీజేపీ నాయకులు, బూత్ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జులు, బూత్ ఇంచార్జులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విజిలెన్స్‌లో కృత్రిమ మేధా టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలి- నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: అవినీతి,అక్రమాలు,నేరాలను నియంత్రించే క్రమంలో విజిలెన్స్ శాఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తే పారదర్శకత,ఉత్పాదకత రెండు గణనీయంగా పెరుగుతాయని హైదరాబాద్ పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్ లక్డికాపూల్‌లోని సింగరేణి భవన్‌లో నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ఐదో రోజు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి,ఆక్రమాలు తగ్గాలంటే వ్యవస్థల్లో మౌలిక మార్పులు అవసరమని,లోప భూయిష్టమైన విధానాలు అక్రమాలకు దారితీస్తాయాన్నరు. వ్యవస్థను పటిష్టపరిచి,మంచి అలవాట్లు, పద్ధతులను అమల్లోకి తేవాలని,సాంకేతికతను అందిపుచ్చుకోవడంద్వారా పారదర్శకత పెరగుతుందన్నారు. సింగరేణి సంస్థతో తనకు 25 సంవత్సరాల అనుబంధం ఉందని,పాత జ్ఞాపకాలను గుర్తు చేశారు. నేడు దేశ జిడిపి పెరుగుదలలో ప్రభుత్వ రంగ సంస్థల పాత్ర ఎంతో ఉందని,సి.ఎం.డి. సంస్థ యువ ఎం.డి. ఎన్. బలరామ్ సారధ్యంలో పలు వ్యాపార విస్తరణ చర్యలద్వారా గ్లోబల్ కంపెనీగా రూపుదిద్దుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ దిశగా మరింత వేగంగా ఏదగాలని, మార్పు స్వీకరించడంలో వెనుకబడ్డ ఆనేక కంపెనీలు మూతపడ్డాయని ఆయన గుర్తు చేశారు. సింగరేణి ఉద్యోగులు సవాళ్లను స్వీకరించి,తమ నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవాలని,విజిలెన్స్ విభాగం ఇతర సంస్థల్లో అమలు చేస్తున్న మంచి పద్ధతలును స్వీకరించడం ద్వారా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సంస్థ సి.ఎం.డి. ఎన్. బలరామ్ అధ్యక్షత వహించి, ప్రసంగిస్తూ సింగరేణి సంస్థ చేపడుతున్న వ్యాపార విస్తరణ చర్యలను వివరిస్తూ ఉద్యోగుల్లో క్రమ శిక్షణను తీసుకురావడంకోసం పని గంటలను సద్వినియోగంకోసం ప్రత్యేక చొరవ చూపుతున్నామని,వ్యవస్థలను మరింత పటిష్ట పరిచేందుకు ఈసారి విజిలెన్స్ వారోత్సవాల్లో ప్రముఖులను ఆహ్వానించి అవగాహన కల్పిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో దేశంలోని 10 రాష్ట్రాల్లోను కార్యకలాపాలు నిర్వహించేలా,అంతర్జాతీయంగా ఖనిజ రంగంలో అవకాశాలను అందిపుచ్చుకునేలా విస్తరణ ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ,కె. వేంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు,తిరుమలరావు,ఏగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కోల్ మూవ్‌మెంట్ ,చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న, జి.ఎం. టి. శ్రీనివాస్, అన్ని ఏరియాల జి.ఎం.లు,కార్పొరేట్ జి.ఎం.లు,వివిధ విభాగాల అధిపతులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసీ చెక్కును అందజేసిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ

కొండాపూర్,మేజర్ న్యూస్ : ప్రజల క్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ కాలనీ కి చెందిన సుజాతకు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి,ఎల్ఓసీ ద్వారా మంజూరైన రూ.2,70,000 ఆర్థిక సహాయానికి సంబంధించిన మంజూరు చెక్కును ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ బాధిత కుటుంబానికి అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేదలకు ఆసరాగా నిలిచి ప్రాణాలను కాపాడుతోందని అన్నారు.



# వనస్థలిపురంలో రన్ ఫర్ యునిటి

**వనస్థలిపుర వీధుల్లో 2 కె రన్**






వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌: సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా శుక్రవారం రాష్ట్రీయ ఎక్తా దివస్ లో భాగంగా వనస్థలిపురం పోలీస్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో రన్ ఫర్ యునిటీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో విధ్యార్ధులు, యువకులు, కాలనీ వాసులు వివిధ ప్రజా సంఘాల సభ్యులు, పోలీసులతో కలిసి 2 వందల మంది వరకు రన్‌లో పాల్గొన్నారు. రన్ ఫర్ యూనిటీలో భాగంగా పోలీస్‌స్టేషన్ పరిధిలోని స్వామి వివేకానంద పార్క్ నుండి హనుమాన్ టెంపుల్, లోటస్ ల్యాప్ స్కూల్, పోస్ట్ ఆఫీస్, రెడ్ ట్యాంక్ మీదుగా పార్క్ వరకు 2 కె రన్ చేయడం జరిగింది. వనస్థలిపురం ఇన్స్‌పెక్టర్స్ మహేష్‌గౌడ్, రాజేష్, ఇతర వింగ్ ఇన్స్‌పెక్టర్స్ కృష్ణంరాజు, నాగచారి, ఎస్.ఐలు గిరీష్‌కుమార్, అనిల్, రవి నాయక్, గౌతమ్, సిబ్బంది పాల్గొన్నారు.

## సమాజసేవకుడు ఏ.విజయకుమార్ జయంతి సభ!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : భారతీయ సాహిత్య అనువాదం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమాజసేవకుడు ఏ.విజయకుమార్ జయంతి సభను నిర్వహించారు. పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, జస్టిస్ చంద్రకుమార్, బీఎస్‌రాములు, డా.పి.విజయలక్ష్మిపండిట్,డా.జెల్ది విద్యాధర్,బిక్కికృష్ణ, యాంకర్,కవయిత్రి పద్మశ్రీలత,క వయిత్రి డా.రాధాకుసుమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విరబూసిన బతుకు చెట్టు (2024)-బద్రినర్సన్ బీఎస్ రాములు జీవితంపై రాసిన పుస్తకాన్ని ఈ సభలో పరిచయం చేసారు. తన 100వ పుస్తకాన్ని అంకితం చేసుకుని విజయకుమార్ తనను పిలిచే 'మామా'పిలుపును సార్థకం చేసుకున్నారని ఇనాక్ పేర్కొన్నారు.

# విద్యుత్ సరఫరా నిలిపి వేత

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:విద్యుత్ మరమ్మతులు, కన్‌స్ట్రక్షన్ పనుల కారణంగా టీచర్స్ కాలనీ ఫీడర్ పరిధిలో నవంబర్ 1వ తేదీ శనివారం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని విద్యుత్ ఎ.ఇ ఒక ప్రకటనలలో తెలిపారు. టీచర్స్ కాలనీ ఫీడర్ పరిధిలోని టీచర్స్ కాలనీ ఫేస్ 1,2,3,4, విజ్ఞాన్ పురి కాలనీ, విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ కాలనీ, చైతన్యనగర్ పార్ట్, సప్తగిరి హిల్స్ కాలనీలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని, అంతరాయనికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# ఏక్తా దివస్




హయత్ నగర్, మేజర్ న్యూస్: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రోగ్రాంని నాగోల్, ఎల్ బీ నగర్ పోలీస్ స్టేషన్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బండ్లగూడ నుండి ఆనంద్ నగర్ %ఇ% రోడ్డు వరకు రన్‌ఫర్‌యూనిటీ 2 కి.మీ రన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది సభ్యులు పాల్గొన్నారు. ఆర్‌రాజీవ్ సహభవన పౌరులు, ఎస్ఐలు దశరథ, ఉమ, ఏసీ వేణు గోపాల్ ఏసీ జంగయ్య తదితరులు పాల్గొన్నారు. ఎల్ బీ నగర్ లో %ఇ% రోడ్డు నుంచి కొత్తపేట %ఇ% రోడ్డు వరకు రన్ ఫర్ యూనిటీ ప్రోగ్రామ్ని నిర్వహించారు.

# సంక్షోభ కాలం-రాజ్యాంగ హక్కులు అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : సంక్షోభ కాలం రాజ్యాంగ హక్కులు అంశంపై ప్రజాసంఘాల ఉమ్మడి వేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం బాగ్ లింగంపల్లి లోని, సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ప్రజా సంఘాల ఉమ్మడి వేదిక నాయకులు , రైతు-కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పట్లోళ్ల నాగిరెడ్డి, వెలుతురు సదానందం లు అధ్యక్ష వర్గంగా వ్యవహరించడం జరిగింది. ఈ సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ.... అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రెండు తెలుగు రాష్ట్రాల గౌరవ అధ్యక్షురాలు : విమలక్క, జస్టిస్ చంద్రకుమార్, పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు : ప్రొఫెసర్ లక్ష్మణ్, మరియు ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, ఎనిశెట్టి శంకర్, గాదగోని / స్టాలిన్, కేస్ ప్రదీప్, ఎస్. బాలరాజు, . తిరుపతి, రాయ మల్లు, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొని ప్రసంగించారు. నేడు దేశంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఫాసిస్టు విధానాలను తీవ్రంగా ఖండిచారు. ఆదివాసుల పై,మావోయిస్టు లపై ఆపరేషన్ కాగర్ పేరుతో గత 22 నెలల కాలంగా మానవ హనానికి పాల్పడం సరైంది కాదన్నారు.పిడికెడు మంది కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలు నెరవేర్చడం కొరకు ఈ దేశ ప్రజల పై ఈ దేశ పాలకులు ఏక పక్షంగా కాల్పులకు తెగబడడాన్ని ఖండించారు.రాజ్యాంగం కల్పించిన మనిషి జీవించే హక్కును కలరాయడాన్ని తీవ్రంగా ఈ సందర్భంగా ఖండిచారు.పాలకులు నేడు వనరులను విధ్వంసం చేస్తున్నారని అన్నారు. కార్పోరేట్ శక్తులకు ఈ దేశ వనరులను కట్టబెట్టడానికి పాలకులు నేడు ఆదివాసులను, మావోయిస్టులైన ఈ దేశ పౌరులను హత్యలు చేస్తున్నారని ఇది దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ దేశ ప్రజల పై ఇవాళ కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగారు పేరు మీద చేస్తున్న మానవహణాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించ వద్దని అంటే ఎట్లా అని అన్నారు.దోపిడీ,పీడన, అసమానతలు ఉన్న దగ్గర, అణచివేత ఉన్న దగ్గర ప్రతిఘటన ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2026 మార్చి 31 నాటికి మావోయిస్టు రైహిత దేశంగా ప్రకటిస్తామని పాలకులు బహూటంగా ప్రకటించడం సరైనది కాదన్నారు. పాలకులు ప్రజాభిష్టం మేరకు పాలన కొనసాగించాలని సూచించారు. మధ్యభారతంలో ఉన్న కనిజ సంపదను పిడికెడు మంది కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే కుట్రలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగారును ముందుకు తెచ్చిందన్నారు. ఈ ఆపరేషన్ కగారి పేరు మీద జరుగుతున్న మానవహనానానికి వ్యతిరేకంగా అందరం ఐక్యమై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు నాగిరెడ్డి, వెల్తురు సదానందం, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శు లు : మల్సూర్,పోతుల రమేష్, రాకెష్మ , రాయమల్లు,వెంకట్ లక్ష్మి, అనసూయ, యాకయ్య,లింగం, లావణ్య,,గంగా, అల్లూరి విజయ్, హన్మాండ్లు, పాలడుగు శ్రీను, నరేందర్, కొండన్న తదితరులు పాల్గొన్నారు.ప్రజాసంఘాల ఉమ్మడి వేదిక. తెలంగాణ రాష్ట్రం. వెల్తురు సదానందం కార్యక్రమాన్ని సమన్వయము చేశారు.

# నామాలగుండు హనుమాన్ విగ్రహ ప్రతిష్ట జరిగి 12 సం. ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: నామాలగుండు శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం 48 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహం ప్రతిష్ట చేసి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గజమాల, తమలపాకుల మాల, వడమాల స్వామి వారికి వస్త్రం వెయ్యడం జరిగింది. ఇందులో ఆలయ మాజీ చైర్మన్ డి. చందర్, మాజీ చైర్మన్ కాచం రాము, చంద్రమౌళి, అర్చకులు ప్రణవ్ కుమార్, ప్రశాంత్ పంతులు, గజమాల దాతలు భాస్కరాచారి మరియు ఆలయ భక్తులు పాల్గొన్నారు.



# సర్దార్ పటేల్ సేవలు చిరస్మరణీయం - మాధవరం కాంతారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడిగా భారతదేశ హోంశాఖ మంత్రిగా, ఉపప్రధానిగా సేవలందించిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు శుక్రవారం కూకట్ పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి ఇంచార్జి- కూకట్ పల్లి స్వఛభారత్ వ్యవస్థాపక అధ్యక్షులు మాధవరం కాంతారావు రావు హాజరై సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# 5కిమ్స్ కడల్స్ ఆధ్వర్యంలో మిసెస్ మామ్ 20205- సీజన్ 9,

- కిమ్స్ కడల్స్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ కె. శిల్పి రెడ్డి వెల్లడి
- తుది విజేతకు కిమ్స్ కడల్స్ ఉచితంగా డెలవరీ






హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: తల్లిదండ్రులు కాబోతున్న జంటలకు అవగాహన పెంచే దిశగా కిమ్స్ కడల్స్ ఆస్పత్రి క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ కె. శిల్పిరెడ్డి క్రయోవివా సహకారంతో దేశంలోని మూడు ప్రధాన నగరాలైన హైదరాబాద్, ముంబై, బెంగళూరు నగరాల్లో మిసెస్ మామ్ 2025 సీజన్ 9ను ప్రకటించారు. ఇప్పటివరకు హైదరాబాద్ నగరంలో 8 సీజన్లను విజయవంతంగా పూర్తిచేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా గర్భిణుల అవసరాలు, వారి ఆందోళనలను పరిష్కరిస్తూ.. కావల్సిన కీలక సమాచారం, వనరులు అందిస్తూ, తల్లులు అయ్యేవరకు వారికి మద్దతుగా నిలిచేలా రూపొందించారు. ఈసారి తొమ్మిదో సీజన్ నవంబర్ 9 నుంచి డిసెంబర్ 7 వరకు కొనసాగుతుంది. తల్లిదండ్రులయ్యే జంటలందరూ ఇందులో ఉచితంగా పాల్గొని.. తమ విజ్ఞానం పెంచుకుని, తమ జీవితాల్లోని ఈ కీలక క్షణాల్లో సరైన నిర్ణయాలు తీసుకోవచ్చు. మాతృత్వ రంగం నుంచి ప్రముఖ నిపుణులు, అనుభవజ్ఞులైన వైద్యులు ఉండడంతో ఇందులో పాల్గొనేవారంతా గర్భం, ప్రసవం, భర్త, కుటుంబం సహకారం, పిల్లల సంరక్షణ, యోగా తదితర అంశాలపై విస్తృతంగా విషయాలు తెలుసుకోవచ్చు. ఈ సీజన్ లో తుది విజేతకు డా. శిల్పి రెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా డెలవరీ చేయనున్నట్లు తెలిపారు. మిసెస్ మామ్ భాగస్వాములు: 1) కిమ్స్ కడల్స్, 2) క్రయోవివా, 3) యోధ డయాగ్నస్టిక్స్, 4) తైలాక్ ఇన్సైట్లు, 5) క్లిక్ పిక్, 6) ఓమ్ని సుటిక్స్, 7) విజార్డ్, 8) కిమ్స్ డెంటల్, 9) ఏఎన్ ఫార్మా, 10) కలశ్ ఫైన్ జ్యూయెల్స్ 11) న్యూబెర్గ్ డయాగ్నస్టిక్స్, 12) ఆర్ ఫర్ ర్యాబిట్, 13) మాంబీ

# పాపులర్ జ్యువెలరీ బ్రాండ్ సిద్ధార్థ ఫైన్ జ్యువెలర్స్ బ్రాండ్ అంబాసిడర్‌గా నందమూరి తేజస్విని



జూబ్లీహిల్స్, మేజర్ నీస్‌బీ తన తాతగారు "నటసార్వభౌమ", "యుగపురుషుడు" నందమూరి తారకరామారావు, తండ్రి "నటసింహం" నందమూరి బాలకృష్ణ మహత్తర వారసత్వాన్ని సగర్వంగా ముందుకు తీసుకెళుతూ నందమూరి తేజస్విని ప్రముఖ ఆభరణాల సంస్థకు బ్రాండ్ అంబాసిడర్‌గా అద్భుతమైన ఆరంగేట్రం చేశారు. ఆమె భర్త మతుకుమల్లి భరత్, విశాఖపట్నం నుంచి పార్లమెంట్ సభ్యుడిగా సేవలందిస్తున్న గౌరవనీయ విద్యావేత్త, రాజకీయ నాయకుడు. సిద్ధార్థ ఫైన్ జువెలర్స్‌తో తేజస్విని గారి ఈ అనుబంధం, నందమూరి కుటుంబానికి, తెలుగు సినీ అభిమానులకు ఒక సంతోషకర ఘట్టంగా నిలిచింది. ఇది తేజస్విని గారి కళాత్మక ప్రయాణానికి కొత్త ఆరంభం మాత్రమే కాదు, నందమూరి కుటుంబం ప్రతిష్టాత్మక వారసత్వాన్ని కొనసాగించే మరో అద్భుత అడుగుగా నిలుస్తోంది. తొలిసారి తెరపై కనిపించిన తేజస్విని తన అద్భుతమైన చరిస్మా, ఆత్మవిశ్వాసంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆమె గ్రేస్, హావభావాలు మంత్ర ముగ్ధులను చేశాయి. నందమూరి వారసత్వానికి తగినట్టుగా నటనలోనూ, నృత్యంలోనూ తేజస్విని తన ప్రతిభను చాటుకుంది. ఇది ఆమె తొలి ప్రయత్నం అయినప్పటికీ, అనుభవజ్ఞురాలిలా ఆత్మవిశ్వాసంగా, సహజంగా నటించి తన తాత, తండ్రి చూపిన సినీ ప్రతిభను గుర్తు చేసింది. ఈ బ్రాండ్ ప్రమోషనల్ వీడియోను దర్శకుడు డి. యమున కిషోర్ అద్భుతంగా తెరకెక్కించారు. తేజస్విని గారి చార్మ్, ఎలిగెన్స్ ని అందంగా చిత్రీకరించారు. బృంద మాస్టర్ కొరియోగ్రఫీ రాయల్ లుక్ తీసుకొచ్చింది. ఎస్.ఎస్. థమన్ అందించిన బ్యూటీఫుల్ మ్యూజిక్ ప్రతి ఫ్రేమ్‌కి పండుగ వాతావరణాన్ని తీసుకురాగ, అయాంక బోస్ సినిమాటోగ్రఫీతో ప్రతి షాట్‌ని విజువల్ ఫీస్ట్ గా నిలిపారు. అవినాష్ కొల్లా ఆర్ట్ డైరెక్షన్, నవీన్ నూలి ఎడిటింగ్ తో పాటు ప్రముఖ ఫోటోగ్రాఫర్ డబూ రత్నానీ తన లెన్స్‌లో తేజస్విని గారిని అద్భుతంగా చూపించారు. కంపెనీ డైరెక్టర్లు సెలబ్రిటీ డిజైనర్ నాగిని ప్రసాద్ వేమూరి, శ్రీమణి మతుకుమిల్లి, శ్రీదుర్గ కాట్రగడ్డ హాజరైన విలేకరుల సమావేశంలో వేమూరి కృష్ణ ప్రసాద్, సంస్థ తరపున మాట్లాడుతూ, నందమూరి తేజస్వినితో బ్రాండ్ అంబాసిడర్‌గా పనిచేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

# బంధాల చిక్కుముడులను విప్పాలి!!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : 'బంధాలు'పై కవి 'ఆర్ద్ర' చెప్పిన విషయాలు ..!! మనలోని ప్రకృతి,బైట ప్రకృతి, విశ్వం ఇవన్నీ మన జీవన గమనంపై ప్రభావం చూపుతాయి. ఈ జీవన సమీకరణాలు అర్థమైతేజీవితంలో స్పష్టత వస్తుంది.ఏ మేథో మథనం లేకుండానే కాలం పరుగులో మనమూ ఉరికినా అంతర్గతంగా ఈ సమీకరణాలు వాటంతట అవే జీవితానికి మార్గనిర్దేశనం చేసేలా మన అంతర్గత ప్రపంచం సిద్దంగా ఉంటుంది. మనపై ఆలోచనల పెద్ద మేఘాన్ని మోస్తూ ఉంటాం కానీ శూన్యమైన బుర్రతోనే తాజాగా జీవిత సంకల్పాల వెంట నడవడం బాగానే ఉంటుంది. ఒక్క క్షణం ఆగి చూసుకునే వీలులేని పరుగు ఉందా? నిజంగా ఉందా? ఊరికే పరుగు పెడ్తున్నామా?లోలోపలి ప్రపంచంలో మనం వేసుకునే ప్రశ్నలకు సమాధానలు మనం వింటున్నామా? ఆ స్వరం విన్పిస్తుందా?అర్థం చేసుకోవాలి.ముడులు వీడుతున్న ఆ క్షణంలో మనసు తేలికైనట్లు , కళ్ళల్లో కాంతి , చల్లదనం ,మాటల్లో స్పష్టత వస్తుందంటే మనం బాగున్నట్లే. నిజంగా చెప్పాలంటే..ఆలోచనల అత్యున్నత స్థితిని మనం కోరుకుంటాం కానీ బైట జీవితంలో జరిగేది మాత్రం అందుకు భిన్నం. మనం అనుకునే ప్రమాణాలు విలువలను కాదని ప్రజలు చాలా సాధారణంగా, సమాజపు పోకడలనే అనుసరించడం కన్పిస్తుంది. చుట్టూ మన చుట్టూ ఉన్న బంధాలు, మనుషులు, వాళ్ళు మనపై చూపుతున్న ప్రభావాలు, ఆకర్షణలు..కుటుంబ బంధాలతో సహా మొత్తం మనపైకి దూసుకొచ్చే మాటలు, ఆదేశాలు, కోపాలు, తాపాలు, నవ్వులు,కట్టుబాట్లు...వాటి అంతర్గత అర్థాలను మనం తెలసుకోవాలి. ఓ వ్యక్తి పదిసార్లు మనపై ప్రభావం చూపేందుకు వస్తే ఏదో ఒక చోట ఆ వ్యక్తి ఎందుకు , ఏం ఆశించి మనల్ని ప్రభావితం చేయాలని చూస్తున్నాడో అర్థం అవుతూనే ఉంటుంది.ఎవ రెన్ని చెప్పినా చివరకు మనం మనలో పడిన ముద్రలనే అనుసరిస్తాం. మన జీవితాన్ని ,మనతో బంధాలను మనం స్పష్టంగా అర్థం చేసుకోవాలనేదే చెప్పాలనుకుంది!బంధం ఏదైనా అర్థం చేసుకోవాలి! బంధాల చిక్కుముడులను విప్పాలి!!

# శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా : పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్, కమలమ్మ బస్తి, జన్మభూమి కాలనీ, శంశిగుడా, సాయి చరణ్ కాలనీ, విజయ నగర్ కాలనీలలో రూ.2 కోట్ల 5 లక్షల 80 వేల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకుకార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జలమండలి అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని అన్నారు. పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మా కార్పొరేటర్లు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్న అన్నారు. అత్యవసరం ఉన్న చోట , నిత్యం పొంగుతున్న ప్రాంతలలోప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి గాని ,కార్పొరేటర్ దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని తెలిపారు. కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని తెలియచేసారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జీఎం హరిశంకర్, డీజీఎం నాగప్రియ, మేనేజర్లు ప్రియాంక, ధూప్సీ నాయకులు కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్షీరాబ్ది ద్వాదశిని పురస్కరించుకొని జాగృతి ఆధ్వర్యంలో ఔషధ మొక్కల ఉచిత పంపిణీ

▶▶ పంపిణీని ప్రారంభించిన వనస్థలిపురం ఎ.సి.పి పల్లె కాశిరెడ్డి ▶▶ మొదటి ముద్ద వద్ద కార్తీక పౌర్ణమి వరకు మూడు వేల మొక్కలు పంపిణీ ఉంటుంది : భావన శ్రీనివాస్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:కార్తీక మాసం క్షీరాబ్ది ద్వాదశి సందర్భంగా జాగృతి అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో వనస్థలిపురం గణేష్ టెంపుల్ సమీపంలోని మొదటి ముద్ద వద్ద ఉసిరి, తులసి, మారేడు, కలబంద, ఇన్సులిన్ అశ్వగంధ, రణపాల, గోరింటాకు లాంటి 17 రకాల ఔషధ, పండ్ల, పూల మొక్కల పంపిణీ కార్యక్రమం జరిగింది. పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనస్థలిపురం ఎ.సి.పి పల్లె కాశిరెడ్డి విచ్చేసి మొక్కల కోసం ఉదయం 10.00 గంటలకు పెద్ద ఎత్తున బారులు తీరిన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ మన పూర్వీకులు రూపొందించిన పండుగల పరమార్ధం అంతా పర్యావరణం/ ఆరోగ్య పరిరక్షణే అని ప్రత్యేకించి కార్తీక మాసంలో సి విటమిన్ సమృద్ధిగా ఉండే ఉసిరి ని ఏదో ఒక రూపంలో కడుపులోకి తీసుకోవాలని ఉసిరి చెట్టుకి పూజలు చేయాలంటే చెట్లు పెంచుకోవాలని, చలికాలం కాబట్టి ఉసిరి తిత్తుల సంబంధిత వ్యాధులు రాకుండా ఉసిరి కాపాడుతుందన్నారు. ప్రకృతి సమతుల్యత దెబ్బతినడం కారణంగా మొంథా తుఫాన్ లాంటి ప్రకృతి వైపరీత్యాలు తరచూ సంభవిస్తున్నాయి, మొన్నటి మొంథా తుఫాన్ కారణంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రాణనష్టంతో పాటు పెద్ద ఎత్తున పంట నష్టం, ఆస్తి నష్టాలు చవి చూడాల్సి వచ్చిందని, భవిష్యత్తులో ఇలాంటి నష్టాలను నివారించడానికి ప్రతి పౌరుడు విధిగా పర్యావరణ అనుకూల జీవన శైలిని దినచర్యలో భాగం చేసుకోవాలని, విచక్షణా రహితంగా చెట్లు నరికే వారిపై పౌరులు ధైర్యంతో యోధుల్లా పోరాడి ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవాలని, అటువంటి వారికి పోలీస్ శాఖ అండదండలు ఎల్లప్పుడు ఉంటాయని తెలిపారు. తను కూడా ఇంటి పైన ఎంతో ఇష్టంతో మిద్దె తోటలు పెంచుతున్నానని, వాటి నుండి వచ్చే కాయలు, పండ్లు, కూరలు తెంచుకొని తినడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని, కృత్రిమ ఎరువులు లేకుండా సహజ ఎరువులతో డాబాపైన పండించే ఆహార పంటలతో అనారోగ్యం దరి చేరద న్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం గత 15 సంవత్సరాలకు పైగా కృషి చేస్తున్న జాగృతి అభ్యుదయ సంఘం సేవలను ఈ సందర్భంగా ఎసిపి కాశిరెడ్డి కొనియాడారు. జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో శ్రీరంగనాద్, గాంధీ, యాదా రామలింగేశ్వర్‌రావు, చిత్తలూరి వేణుమాధవ్, గోపాల్ దాస్ రాము, రవీందర్‌రెడ్డి, గుద్దేటి నర్సింహులు, పెయింటర్స్ యూనియన్ అధ్యక్షులు మెండెం లక్ష్మణ్, యోగా మాస్టర్ రాకేష్, ఓబులేష్ యాదవ్, మహిళా భక్తులు పాల్గొన్నారు.



# పేదల పెన్నిధి ఇందిరమ్మ

**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గరీబీ హఠావో అనే నినాదంతో దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పేదల పెన్నిధిగా వారి అభ్యున్నతికి, సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శుక్రవారం ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆమె విగ్ర హానికి పూలమాలవేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు టి.వెంకటేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బీకే శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు ఎస్ ఆర్ ప్రసాద్, వెంకూ, ఇందిర, సీనియర్ నాయ కులు పిట్టల శ్రీనివాస్, పిట్టల నాగరాజు, పీవీ సత్యనారాయ ణ, మల్కాజిగిరి డివిజన్ అధ్యక్షుడు సంపత్ గౌడ్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, గౌతంనగర్ డివిజన్ అధ్యక్షుడు గ్యార ప్రవీణ్, షకీల్, మైమూదా బేగం, తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికతపై అవగాహనా కార్యశాల




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం హైదరాబాదులోని గిట్ హబ్ (విద్యార్థుల నేతృత్వంలోని టెక్ కమ్యూనిటీ) క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం అధునాతన సాంకేతికతలపై అవగాహనా కార్యక్రమాన్ని 'గిట్ సెట్ గో' పేరిట తొలి విడత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులే తమ తోటి విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం ఈ కార్యశాల ప్రత్యేకత.సైద్ధాంతిక అవగాహనకు మించి ఆచరణాత్మక అనుభవాన్ని అందించడం, ఇందులో పాల్గొనేవారు వ్యక్తిగత ప్రాజెక్టుల కోసం గిట్ ని నమ్మకంగా ఉపయోగించడానికి, ఓపెన్-సోర్స్ కమ్యూనిటీలకు దోహదపడటానికి సాధికారత కల్పించడంపై ఈ కార్యశాల దృష్టి సారించింది. వెర్షన్ కంట్రోల్ సిస్టమ్స్ (డీసీఎస్), సహకార సాఫ్ట్ వేర్ అభివృద్ధిలో వాటి ప్రాముఖ్యత యొక్క అవలోకనంతో ఈ కార్యశాల ప్రారంభమైంది. గిట్ ఇన్ స్టాలేషన్, కాన్ఫిగరేషన్, రిపోజిటరీ సృష్టి, క్లోనింగ్ ద్వారా మార్గనిర్దేశం చేశారు. తరువాత ఫోర్కింగ్ షేర్డ్ రిపోజిటరీలలో పనిచేయడం నేర్పించారు. గిట్ హబ్ విద్యార్థి అభివృద్ధి కోసం ఉద్దేశించడానికి గల కారణాలు, దాని ప్రయోజనం, వినియోగాలను వివరించారు. ఇందులో పాల్గొన్నవారికి ఆయా అంశాలపై స్పష్టత, సాంకేతిక అవగాహన ఏర్పడ్డాయి. సీఎస్ఈ మూడో ఏడాది విద్యార్థులు సాయి గురు, హర్ష ఈ కార్యక్రమంలో ప్రధాన శిక్షకులుగా వ్యవహరించారు. దాదాపు 40 నుంచి 50 మంది విద్యార్థులు ఈ కార్యశాలలో పాల్గొని ఆయా సాంకేతికతలు, అధునాతన అంశాలపై లోతైన అవగాహనను ఏర్పరచుకున్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

**పర్యావరణ ప్రేమికులు సామాజిక వేత్త.కోలా రవీందర్ ముదిరాజ్**



నిజాంపేట్ మేజర్ న్యూస్ : భారతదేశ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పర్యావరణ ప్రేమికులు సామాజిక వేత్త కోలా రవీందర్ ముదిరాజ్ అన్నారు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా శుక్రవారం శుక్రవారం సూరారం చౌరస్తాలో నార్త్ సిటీ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా బోలా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ అప్పటి నైజాం పాలనలో హైదరాబాదును విలీనం చేసిన ఘనత ఆయనకే దక్కిందన్న అన్నారు విద్యార్థులు ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల పీఈటి ఉపాధ్యాయులు రమేష్ నాయక్, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు రక్షణ కల్పించడమే పోలీసుల ధ్యేయం

**జవహర్‌నగర్ ఇన్స్పెక్టర్ సైదయ్య**



జవహర్ నగర్, మేజర్‌న్యూస్‌: ప్రజలకు రక్షణ కల్పించడమే పోలీసుల ధ్యేయమని జవహర్‌నగర్ ఇన్స్పెక్టర్ సైదయ్య అన్నారు. పోలీసుల అమరవీరుల వారోత్సవాలు, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దమ్మాయిగూడ మున్సిపల్ చౌరస్తాలో సర్దార్ యూనిటీ మార్చ్ నిర్వహించారు. ద మ్మాయిగూడ చౌరస్తా నుంచి సాకేత్ వరకు నిర్వహించిన ర్యాలీకి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ...దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన గొప్పనేత భారత మాజీ ఉప ప్రధాన మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివన్నారు. ప్రాణత్యాగాలు చేసిన అమర వీరుల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని తెలిపారు. చట్టాలపై అవగహన కలిగిఉండాలని, సమస్యలు ఎమి ఉన్నా నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో డీఐ శ్రీనివాస్, అడ్మిన్ ఎస్సై ఇద్రిస్ అలీ, ఎస్సైలు రాంనాయక్, వేణుమాదవ్, లక్ష్మన్, మమత, మౌనిక, సరస్వతి విద్యానికేతన్ పాఠశాల ఉపాధ్యాయులు, విధ్యార్థులు, సీనియర్ సిటిజన్స్, వివిధ పార్టీల నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒంటరి పోరాటాలతోనే పార్టీని బలమైన శక్తిగా మారుస్తాం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : టిఆర్ఎస్ ( డి) ఒంటరిగానే ఎన్ని కలకు పోతుందని, భవిష్యత్తు ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తు ఉండదని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నరాల సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన పార్టీ నేతలతో కలిసి మాట్లాడారు. భవిష్యత్తులో పార్టీ బలపడాలంటే ఒంటరి పోరాటం తప్పనిసరి అన్నారు. 119 నియోజకవర్గాలు, 17 పార్లమెంటు స్థానాల్లో మన పార్టీ అభ్యర్థులకు అవకాశం కల్పిస్తామన్నారు. రాజకీయం చదరంగం కాదు ఎన్నికల రణరంగమని గుర్తు చేశారు . పోరాటాలకు, ధర్నాలకు సిద్ధం కావాలనీ క్యాడర్ కు పిలిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పేరాల రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు బొక్క నాగేశ్వరరావు , రాష్ట్ర సహాయ కార్యదర్శి కొత్తూరు శంకర్ తదితరులు పాల్గొన్నారు

# హిందీ ప్రచారసభలో ఇందిరాగాంధీ వర్ధంతి సభ




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఇందిరాగాంధీ ధైర్య సాహసాలు ప్రతి మహిళకు ఆదర్శమని హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్. గైబువల్లి అన్నారు. శుక్రవారం హిందీ ప్రచారసభ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో ఇందిరాగాంధీ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ ప్రచారసభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్. గైబువల్లి ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎస్.గైబువల్లి మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ భారతదేశ మొట్టమొదటి ఏకైక మహిళా ప్రధానిగా గుర్తు చేశారు. ప్రధానమం త్రిగా 1966 నుండి 1977 వరకు 1980 నుండి 1984 వరకు రెండు సార్లు ప్రధానమంత్రి అయ్యారని, ఈమెకు భారతదేశ ఉక్కుమహిళగా పేరు ఉందని చెప్పారు. ఆమె కాలములో బ్యాంకులను జాతీయం చేయడం గొప్ప నిర్ణయమని తెలిపారు. ప్రతి మహిళకు ఆమె ధైర్యసాహసాలు ఆదర్శనీయమని తెలిపారు. ఈ కార్యక్రమములో హిందీ ప్రచారసభ హైదరాబాద్ విశేష అధికారి శృతికాంత్ భారతి, రిజిస్ట్రార్ డా? శంకర్ సింగ్ ఠాగూరు, ఆఫీసు సెక్రటరీ కె.వెంకటేశ్వర్, శివలింగం, మాయ, తెలంగాణ హిందీ ప్రచారసభ అధ్యక్షుడు కె.రామచందర్, సెక్రటరీ రాజు, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కోర్సుల ట్రైనర్స్ ఎలిజిబెత్ రాణి, ప్రేమ, సురేఖ, హిందీ ప్రచారసభ ఉద్యోగులు, శిక్షణార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఐ.ఎం.ఏ.హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ బ్రాంచ్

# నూతన అధ్యక్షులు డా. రవికుమార్‌ను సత్కరించిన పేట్లబుర్జ్ ఆసుపత్రి డాక్టర్ల బృందం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఏలక్షన్ కమీషన్ ఐ.ఎం.ఏ. హైదరాబాద్ ఏయిర్ పోర్ట్ బ్రాంచ్‌కు నూతన అధ్యక్షులుగా పేట్లబుర్జ్ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి పిడియాట్రిక్ ప్రొ. డా. ఎన్. రవికుమార్ ఏకగ్రీవంగా ఏన్నికైన సందర్భంగా శుక్రవారం పేట్లబుర్జ్‌లోని ప్రభుత్వ మాడ్రన్ ఆసుపత్రిలోని నియో నాటల్ డిపార్టుమెంట్‌కు చెందిన అసిస్టెంట్ ప్రొ.డా. విష్ణు ప్రియ,సీనియర్ రెసిడెంట్ డా. వెంకట్,డా. ఎస్.ఆర్. సుల్తానా,డా. విజయలక్ష్మిలు ప్రత్యేకంగా డా. రవికుమార్ ఛాంబర్‌లోకల్సి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.



## గోల్కొండ మండలం అటెండర్ నాగమణి రిటైర్‌మెంట్‌లో పాల్గొన్న నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోల్కొండ మండల కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న నాగమణి శుక్రవారం రిటైర్ అయ్యారు. ఈ మేరకు తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణ తమ తోటి యూనియన్ ప్రతినిధులతోకల్సి గోల్కొండ మండలంలో నిర్వహించిన రిటైర్‌మెంట్ కార్యాక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిటైర్ అయిన నాగమణికి శాలువాకప్పి పుష్పగుచ్ఛం అందజేసి, ప్రత్యేకంగా వినాయకుడి విగ్రహాన్ని అందజేసి, రిటైర్‌మెంట్ శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం వర్కల సత్యనారాయణ మాట్లాడుతూ నాల్గవ తరగతి ఉద్యోగులు రిటైర్ అయి ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వారిపట్ల మానవతాధృక్పథంతో స్పందించి,వారి రిటైర్‌మెంట్ బెనిఫిట్‌లను సత్వరమే అందించేందుకు తగిన చొరవ తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నాల్గవ తరగతి ఉద్యోగుల జీత,భత్యాలు అంతంత మాత్రంగానే ఉన్నందున, వారి రిటైర్‌మెంట్ బెనిఫిట్‌ను ఏమాత్రం ఆలస్యం చేయకుండా వారికి వెంటనే రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అందించేందుకు తగిన చొరవ తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల జి.పి.ఓ. ఊశన్న,ఆఫీస్ సబార్డినేట్లు మహేందర్,లక్ష్మమ్మ,మరియమ్మ,రామస్వామి, శ్రీనివాస్,సురేష్‌తోపాటు సహ ఉద్యోగులు పాల్గొని నాగమణికి ఘనంగా పదవీ విరమణ వీడ్కోలు తెలియజేశారు.

# శివ, విష్ణు, సహస్రనామ పారాయణం - ప్రవచనములు విందాం

- శ్రీ పార్వతి పరమేశరుల కృపకు పాత్రులమవుదాం
- శ్రీ శివ మార్కండేయ దేవాలయం అధ్యక్షులు మ్యాన సత్యనారాయణ
- కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు సిహెచ్. వి. ఆర్. కె. మూర్తి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకార్తీక మాసాన్ని పురస్కరించుకొని తిరుమల తిరుపతి దేవస్థానములు, హింధూ ధర్మ ప్రచార పరిషత్ హైదరాబాద్, శ్రీ శివ మార్కండేయ దేవాలయం వారు సంయుక్తంగా ప్రవచన సప్తాహం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఎన్.జి.ఓస్ కాలనీలోని శ్రీ శివ మార్కండేయ దేవాలయ ప్రాంగణంలో ప్రతి రోజు సాయంత్రం నిర్వహిస్తున్న ప్రవచనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి ప్రవచన కర్త గాజుల సత్యనారాయణ మూర్తి చే కార్తీక మాసము - స్నాన, దీప, దాన ఉప వాస మహిమలు ప్రవచనం జరిగింది. కార్యక్రమానికి ఆలయ కమిటి సభ్యులు, కాలనీ వాసులు హాజరై ప్రవచన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్తోత్ర పారాయణం, శివ, విష్ణు సహస్ర నామ పారాయణం ప్రవచనములు వినడం ద్వారా శ్రీ పార్వతి పరమేశ్వరుల కృపకు పాత్రులమవుతామని



ఈ సందర్భంగా ఆలయ కమిటి అధ్యక్షుడు మ్యాన సత్యనారాయణ వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు, కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి తెలిపారు. కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన ఆలయ కమిటి సభ్యులు, సమన్వయ కర్త సుగ్గున శ్రీరాములు, భక్తులకు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

# గొట్టిపర్తి యశోదకు గౌరవ డాక్టరేట్!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : కవయిత్రి యశోద గొట్టిపర్తి రచయిత్రికి గౌరవ డాక్టరేట్ పురస్కార ప్రధానం చేశారు.విశాఖపట్నంలోని డాక్టర్ చిన్నారావు వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతి ఏటా వివిధ రంగాల్లో కృషి చేసిన వారికి జాతీయ స్థాయిలో సేవా అవార్డులను ప్రదానం చేస్తుంది.గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని గొట్టిపర్తి యశోద గారికి ప్రదానం చేసి గొట్టిపర్తి కవిత్వం,సాహిత్య సేవలను, సామాజిక సేవలను ఆధ్యాత్మిక సేవను ప్రశంసించారు.

## శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో

# ఆకట్టుకున్న అంబరిషోపాఖ్యానం





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃశ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం సచివాలయనగర్, వనస్థలిపురం భక్త సమాజం వారి ఆధ్వర్యంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న ప్రవచన సప్తాహం కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు శ్రీ వాసవికన్యకాపరవేంశ్వరి దేవాలయ ప్రాంగణంలో నారుమంచి శ్రీ రామచంద్రమూర్తి చే అంబరిషో పాఖ్యానం ప్రవచన కార్యక్రమం జరిగింది. ఆలయాల ప్రతినిధులు, కాలనీల వాసుల సహకారంతో వనస్థలిపురంలో పర్వదినోత్సవాల సందర్భాలలో ప్రవచన సప్తాహ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ప్రచవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి తెలిపారు. ఏడు రోజుల పాటు ప్రముఖ ప్రవచన కర్తలచే కార్యక్రమాలు రూపొందిస్తున్నామని, అందులో భాగంగా ఆఖరి రజు ఆద్యాత్మిక వేత్త ప్రవచన కర్త డాక్టర్ అనంతలక్ష్మి వంటి ప్రముఖులను ఆహ్వానించి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రవచనం కార్యక్రమానికి విచ్చేసిన దేవాలయం అధ్యక్షులు వేముల జయరాములు, ప్రవచన కర్తను సత్కరించగా, కార్యదర్శి లక్ష్మినారాయణ ఇతర కార్యవర్గ సభ్యులు, భక్తులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి సహకరించిన సుగ్గున శ్రీ రాములుకు ఈ సందర్భంగా సిహెచ్. వి. ఆర్. కె మూర్తి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

# ఉత్సాహంగా 'రన్ ఫర్ యూనిటీ'తో ఏకతా సందేశం

## ఏ వైభవంగా సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం బంజారాహిల్స్‌లో ఘనంగా నిర్వహించారు. "రాష్ట్ర ఏకతా దివస్"లో భాగంగా ఈ కార్యక్రమం ఉదయం కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్ద ప్రారంభమైంది.వెస్ట్ జోన్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్, అదనపు డీసీపీ టి. గోవర్ధన్, బంజారాహిల్స్ ఏసీపీ వెంకట్ రెడ్డి, పంజాగుట్ట ఏసీపీ మురళి కృష్ణ, బంజారాహిల్స్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, జూబ్లీహిల్స్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డిలతో పాటు పశ్చిమ మండలంలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు, సిబ్బంది భారీగా పాల్గొన్నారు.పలు కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా "వన్ కే రన్"లో పాల్గొని ఏకతా, ఐకమత్య సందేశాన్ని చాటారు.ప్రసిద్ధ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి "రన్ ఫర్ యూనిటీ"కి రన్ ను ప్రారంభం చేశారు. అనంతరం బిగ్ బాస్ ఫేమ్ సోహెల్ మరియు ట్రైనర్ దీపిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వీరు విద్యార్థులతో కలిసి సంగీతం నడుమ లయబద్ధంగా నిర్వహించిన డాన్స్ కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు.సర్దార్ పటేల్ యొక్క ఐకమత్య స్ఫూర్తిని గుర్తు చేస్తూ నిర్వహించిన ఈ రన్ కార్యక్రమం యువతలో దేశభక్తి, సమైక్యతా భావాలను పెంపొందించడమే లక్ష్యమని డీసీపీ శ్రీనివాస్ తెలిపారు.

# చేనేతకారులకు మరింత చేయూతనివ్వాలి : జయేష్ గుప్తా

## ఏజాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభించిన మంజు అగర్వాల్...



సోమాజిగూడ/మేజర్ న్యూస్: బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 లోని కళింగ కల్చరల్ హాలులో ఏర్పాటైన జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన 2025, సోషలైట్ మంజు అగర్వాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఇక్కడి హాలు లో కొలువుదీరిన చేనేత కారులు వస్త్రోత్పత్తులను ఆమె తిలకిస్తూ, చేనేత కారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసుకుంటూ కలవడిగా తిరిగారు. భారతీయ సంస్కృతి లో పట్టు , హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని మంజు అగర్వాల్ అన్నారు. ఈ ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలేదని, నేటి తరం యువత కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారన్నారు. నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ నవంబర్ 4వ తేది వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో దేశం లోని 14 రాష్ట్రాల నుండి చేనేత కారులు , చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 75 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.

# ఇందిరమ్మకు కాంగ్రెస్ నేతల నివాళి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాలు మేరకు శుక్రవారం దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని నేరేడ్ మెట్ లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. నేరేడ్మెట్ క్రాస్ రోడ్ లోని ఇందిరాగాంధీ విగ్ర హానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భం గా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమ న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఎస్ ఆర్ ప్రసాద్, ఇందిరా చంద్రశేఖర్, సీనియర్ నాయకులు పి.చంద్రశేఖర్, చిర్రా రాజలింగం, పి.యాది, ప్రవీణ్, జాన్సన్, రాఘవన్, ప్రభ, చెన్నారెడ్డి, మోహన్, నర్సింగ్ రావు, చార్లీ, యాప్రాల్ మహేష్, కృష్ణ, రాజేష్, సప్తగిరి కాలనీ కృష్ణ, అజయ్, పాస్టర్ రాజు, మనోజ్, డిమ్మి మహిళా నాయకురాలు సుధానాయుడు, మల్లిక, కవిత, సుధా, లక్ష్మి, విజయలక్ష్మి, కోటేశ్వరి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసాశ్రమ శతాబ్ది ఉత్సవాలు...!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :గాంధీనగర్ డివిజన్లోని శ్రీ మళయాల స్వామి మఠం ఆధునీకరణ మరియు శ్రీ వ్యాసాశ్రమ శతాబ్ది ఉత్సవాల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ , శ్రీ వ్యాసాశ్రమ పీఠాధిపతులు, పరిపూర్ణానందగిరి స్వాముల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొని పీఠాధిపతుల దివ్య ఆశీర్వాదాలు పొందారు.98 వ సనాతన వేదాంత జ్ఞాన సభల సందర్భంగా శ్రీ మళయాల స్వామి మఠం గాంధీనగర్ ఆశ్రమాన్ని హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ, మలయాళ స్వామి భక్త బృందం మరియు శ్రీ గాదిరెడ్డి రామకృష్ణ రెడ్డి సౌజన్యంతో అధునాతనంగా నిర్మించుకోవడం చాలా సంతోషకరం అని వినయ్ కుమార్ అన్నారు. కార్యక్రమంలో లక్ష్మణ్ గుప్తా, కె.శివ కుమార్, కె.సత్యం,లింగ ప్రకాష్,ఆనంద్ గుప్తా మరియు మళయాల స్వామి ఆశ్రమ భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ విధుశేఖర భారతీ స్వామిని దర్శించుకున్న సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్



నల్లకుంట, మేజర్ న్యూస్: సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య మహా సంస్థానం, దక్షిణామ్నాయ శ్రీ శారదా పీఠం, శృంగేరి పీఠాధిపతి జగద్గురు శ్రీ శ్రీ విధుశేఖర భారతీ మహా స్వామిని గురువారం రాత్రి దర్శించుకున్నారు.శ్రీ శ్రీ విధు శేఖర భారతీ మహాస్వామి ధర్మ యాత్ర 2025 లో భాగంగా హైదరాబాద్ లోని నల్లకుంట శంకరమఠంకు విచ్చేసిన జగద్గురు శ్రీ శ్రీ విధుశేఖర భారతీ మహాస్వామిని సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్ దర్శించుకోని ఆశీస్సులు పొందారు.అనంతరం స్వామి శంకరమఠం ప్రాంగణంలో శ్రీ చంద్ర మౌళీశ్వర అభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శంకరమఠం ధర్మాధికారి చింతలపాటి శ్రీనివాసమూర్తి, బ్రాంచ్ హెడ్ గోరుగంతు రవి, పలువురు ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జక్కల శ్రీ శైలం యాదవ్‌కు సంజయ్ కుమార్ శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃఎల్బీనగర్ నియోజకవర్గం గడ్డి అన్నారం డివిజన్ బి.ఆర్.ఎస్ అధ్యక్షులు జక్కల శ్రీ శైలం యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కర్మన్‌ఘాట్ చిరాగ్ హోటల్‌లో జరిగిన పుట్టిన రోజు వేడుకల్లో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్ కుమార్, బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గోని శ్రీధర్‌గౌడ్, వరుణ్ డెవలపర్స్ సిఎండి డా. రమేష్ నాయుడు, అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కూరెళ్ల వేములయ్యగౌడ్, సంతోష్ కురుమ, సిహెచ్. శ్రీనివాస్ తదితరులు శ్రీ శైలం యాదవ్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ శైలం యాదవ్ భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించి ప్రజలకు మరిన్న సేవలు చేయాలని వారు ఆకాంక్షించారు.

## వనస్థలిపురంలో పోలీస్ అమర వీరుల దినోత్సవ వారోత్సవాలు

▶▶ప్రభవి గార్డెన్‌లో రక్త దాన శిబిరం ▶▶రక్త దానం చేసిన పోలీస్ అధికారులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః పోలీస్ అమరుల వారోత్స వాలలో భాగంగా రాచకొండ కమీషనర్ సుధీర్‌బాబు ఐపిఎస్ ఆదేశాల మేరకు బుధవారం వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని నాలుగు పోలీస్ స్టేషన్‌ల ఆధ్వర్యంలో మిత్ర బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో చింతల్ కుంటలోని ప్రభవి గార్డెన్‌లో రక్త దాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో మొత్తం 60 సివిల్ సభ్యులు, పోలీస్ అధికారులు పాల్గొని రక్త దానం చేశారు. పోలీస్ అమరుల త్యాగాలను స్మరించుకుంటూ సమాజానికి సేవ చేయడం ద్వారా వారి స్ఫూర్తిని కొనసాగించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఈ సందర్భంగా వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి, సిఐ టి. మహేష్‌గౌడ్‌లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏసిపి కాశిరెడ్డి, సిఐలు మహేష్‌గౌడ్, నాగరాజు, శంకర్, రాజేష్, అశోక్‌రెడ్డి డివిజన్ ఎస్‌ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు రక్తదానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

# గీతంలో ఉత్సహభరితంగా హాలోవీన్ వేడుక



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు మరో వినూత్న కార్యక్రమానికి వేదికైంది. గీతం క్యాంపస్ లైఫ్ లోని విద్యార్థి విభాగాలు– వాస్ట్రోనోవా, అనిమే మాంగా, జీ–స్టూడియో, ఆర్కా (ఏఆర్ సీఏ)లు సంయుక్తంగా శుక్రవారం ప్రాంగణంలో కళ, ఫ్యాషన్, సంగీతం, మిస్టరీలను మిళితం చేసిన ఒక ప్రత్యేకమైన హాలోవీన్ వేడుక 'షాడోస్ అండ్ సిల్హౌట్స్'ను ఉత్సాహభరింతంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమం విశ్వవిద్యాలయాన్ని ఊహ, వినోదాల మేలు కలయికగా నిలిచింది. విద్యార్థులు తమ సృజనాత్మకతను ఆకర్షణీయమైన కార్యకలాపాల ద్వారా ప్రదర్శించారు. థ్రిల్లింగ్ మర్డర్ మిస్టరీ, మనస్సును కదిలించే ఎస్కేప్ రూమ్ సవాళ్లు, ప్రతి ఒక్కరినీ ఉర్రూతలూగించే ఉల్లాసమైన డీజే కార్యక్రమం, ప్రాంగణాన్ని మినీ కామిక్–కాన్ గా మార్చిన అద్భుతమైన కాస్ ప్లే కవాతుల మేళవింపుగా దీనిని రూపొందించారు. పండుగ స్ఫూర్తికి అదనంగా ఒరిగామి కార్యశాల, కళ్ళు మిరిమిట్లుగొలిపేలా సాగిన ర్యాంప్–వాక్, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమ స్నేహితులతో జట్టు కట్టడం, కొత్త అనుభవాలను అన్వేషించడం, చిరస్మరణీయ క్షణాలను మధుర జ్ఞాపకాలుగా మలచుకోవడంతో ప్రాంగణంలోని ప్రతి మూల సందడిగా మారింది. గీతం విద్యార్థి జీవితంలోని నిజమైన స్ఫూర్తితో పాటు సమ్మిళిత, సృజనాత్మక వ్యక్తీకరణతో నిండిన ఉత్సాహం, స్నేహాలను ప్రతిబింబించాయి. ఈ యేడాది అత్యంత ఉత్తేజకరమైన, చిరస్మరణీయమైన వేడుకలలో ఒకటిగా ఇది నిలిచిపోయిందని అందులో పాల్గొన్న విద్యార్థులు పలువురు అభిప్రాయపడ్డారు. గీతం కళాత్మక ప్రతిభను, యువతలో ఆనందాన్ని ఎలా పెంచుతుందో అందంగా చూపింది. మొత్తంగా ఈ వేడుక ప్రాంగణమంతటా ఉత్సాహభరితమైన ప్రకంపనలతో నిండిపోయేలా చేసింది.

# హైదరాబాద్ బ్యూటీ ఫెస్టివల్ 'ది గ్లాస్ బాక్స్'తో అందాల వేడుక ప్రారంభం

nexus HYDERABAD

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : వివాహాలు, వేడుకలు, పార్టీలు, బహుమతులు ఈ సీజన్‌కి ప్రత్యేక కాంతిని జోడించేందుకు నెక్సస్ హైదరాబాద్ మాల్ మరొకసారి ముందుకొచ్చింది. తన ప్రజాదరణ పొందిన బ్యూటీ ఫెస్టివల్ 'ది గ్లాస్ బాక్స్' మూడో ఎడిషన్‌ను నవంబర్ 1 నుంచి డిసెంబర్ 7 వరకు ఘనంగా నిర్వహించనుంది.ఈ ఉత్సవంలో మేకప్, స్కిన్ కేర్, హెయిర్ కేర్, సువాసన ఉత్పత్తులు, వెల్‌నెస్ బ్రాండ్లు అన్నీ ఒకే వేదికపై అందుబాటులో ఉంటాయి. తాజా ట్రెండ్స్, వెడ్డింగ్ సీజన్‌కి అవసరమైన కొత్త ఉత్పత్తులను చూడడానికి, ప్రయత్నించడానికి ఇది ఒక ప్రత్యేక అవకాశం. ఫెస్టివల్‌లో భాగంగా లైవ్ డెమోలు, బ్యూటీ నిపుణుల సలహాలు, మేక్‌ఓవర్ జోన్లు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. ఈవెంట్ సమయంలో షాపింగ్ చేసిన వారికి ప్రత్యేక రాయితీలు, గిఫ్ట్ ప్యాక్‌లు, డబుల్ రివార్డ్ పాయింట్లు, అలాగే "షాప్ , విన్" బహుమతులు అందుబాటులో ఉంటాయి. ఈ వేడుకలో పాల్గొనే ప్రముఖ బ్రాండ్లలోసెఫోరా, టిరా, మాక్, బాత్ , బాడీ వర్క్స్, విక్టోరియాస్ సీక్రెట్, నైకా, ఫారెస్ట్ ఎసెన్షియల్స్, ది బాడీ షాప్, హెల్త్ , గ్లో, కలర్‌బార్, ది ఫేస్ షాప్, బాంబే షేవింగ్ కంపెనీ, వెదిక్స్, డైలీ లైఫ్ ఫరెవర్ 52, టోనీ , గై, ఎన్‌వి సలూన్ తదితర బ్రాండ్లు ఉన్నాయి. ఫెస్టివల్ ముఖ్యాంశాలు:వివాహాలు, వేడుకల సిద్ధతకు సరైన సమయం కొత్త ఉత్పత్తులు, స్టైలింగ్ ఆలోచనలు, నిపుణుల సూచనలు అన్నీ ప్రముఖ బ్రాండ్లపై ప్రత్యేక ఆఫర్లు, రివార్డులుఫోటో జోన్లలో సరదాగా ఫోటోలు తీసుకునే అవకాశం ఈ సీజన్‌లో అందంగా మెరవాలని అనుకునే ప్రతి ఒక్కరికీ 'ది గ్లాస్ బాక్స్' సరైన వేదిక!

# నేటి ఆత్మగౌరవ ప్రదర్శనతో దళితుల ఉనికిని బలంగా చాటుదాం

● సిజెఐపై దాడి చేసి మూడు వారాలు గడిచింది ● నిందితుడి పై నేటికీ కఠిన చర్యలేవి ● దళితులపై జరిగిన దాడిగా భావిస్తున్నాను ● సంఘటిత శక్తిగా హైదరాబాదుకు తరలి రండి ● వ్యవస్థల మౌనాన్ని ప్రశ్నిద్దాం ● ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పైన జరిగిన దాడిని కుల వివక్షగా, దళితుల మీద జరిగిన దాడిగా ఎమ్మార్పీఎస్ భావిస్తుందని జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పేర్కొన్నాడు . ఈ మేరకు శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ, ఇతర మాదిగ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా, ప్రజాసంబద్ధంగా, శక్తివంతంగా ఈ దాడులను తిప్పికొట్టాలనే దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనను నేడు చేపడుతున్నామని అన్నారు. గ్రామ గ్రామాన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దళితులు తరలిరావాలని కోరారు. ఉదయం ఇందిరా పార్క్ నుంచి బయలుదేరి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం ముందు నుంచి బషీర్బాగ్ లోని జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందని అన్నారు. దళిత సీజే పై దాడి జరిగి మూడు వారాలు గడిచిన అన్ని వ్యవస్థలు మౌనంగా ఉండడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. న్యాయ స్వతంత్రతను, న్యాయవ్యవస్థ గౌరవాన్ని కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. రాజ్యాంగాన్ని బలహీనపరిచే కుట్రలు జరుగుతున్న ఈ సమయంలో దళితులు సంఘటిత శక్తిగా మారాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కుల మతాలు, రాజకీయాలతో సంబంధం లేకుండా ఈ ఆత్మ గౌరవ ప్రదర్శనలో అందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు

## నవీన్ యాదవ్‌కు మద్దతుగా మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రి జూపల్లి కృష్ణారావు ఎన్నికల ప్రచారం



చందానగర్,మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రి జూపల్లి కృష్ణారావు, టిపిసిసి జనరల్‌సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్,మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్,చందానగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు మిరియాల ప్రీతం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి చెందాలంటే నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా 'రన్ ఫర్ యూనిటీ'





మాదాపూర్,మేజర్ న్యూస్ : ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా సైబరాబాద్ పోలీసులు ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ" '2-కే రన్' జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. 2 కి.మీ పరుగు మాదాపూర్ టీ-హబ్ గేట్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదాపూర్ డీసీపీ రితిరాజ్ సర్దార్ వల్లభాయ్ పటేల్ కు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం డీసీపీ రితి రాజ్ మాట్లాడుతూ రాచరిక రాష్ట్రాలను ఏకం చేయడంలో మరియు బలమైన మరియు ఐక్య భారతదేశానికి పునాది వేయడంలో ఆయన కీలక పాత్రను గుర్తించారు. పరుగులో పాల్గొనడం గెలవడం కంటే ముఖ్యమని, పట్టుదల మరియు జట్టుకృషి యొక్క ప్రాముఖ్యతను చెప్పారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ అడిషనల్ డీసీపీ ఉదయ్ రెడ్డి, ఎసిపి శ్రీధర్, మియాపూర్ ఎసిపి శ్రీనివాస్ కుమార్, మాదాపూర్ జోన్ ఇన్స్పెక్టర్లు, ఎస్ సి ఎస్ సి సీఈఓ నవేద్ ఖాన్, ఎస్ సి ఎస్ సి ప్రాజెక్ట్ మేనేజర్ భాను మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్రీయ ఏక్తా దివస్



హయత్ నగర్, మేజర్ న్యూస్: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రోగ్రాంని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సురేష్ బాబు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య అనంతరం ఒక్క రక్తపు చుక్క చింది ంచకుండా దేశంలోని సంస్థలు అన్నిటిని భారతదేశంలో కలిసేలా చేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ కు దక్కుతుందని అన్నారు. మొదటి ఉప ప్రధానిగా, హోం మంత్రిగా దేశ సమైక్యతకు ఎంతగానో కృషి చేశారని గుర్తుకు చేశారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు కలిసి ఐక్యత ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, ఇందిరా, అకాడమిక్ కోఆర్డినేటర్ నరసింహ, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ మధు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు యాదగిరిరెడ్డి, శారదా దేవి, ఎన్సిసి ఆఫీసర్ ధనరాజ్, ఫిజికల్ డైరెక్టర్ అనిత, లైబ్రేరియన్ దుర్గాప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 11లక్షల విలువైన సెల్‌ఫోన్లను రికవరీ చేసిన నాంపల్లి పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వివిధ కంపెనీలకు చెందిన సెల్‌ఫోన్లను పోగొట్టుకున్న,చోరీకి గురిఅయిన సెల్‌ఫోన్లను నాంపల్లి పోలీసులు ఏకంగా రూ.11లక్షల విలువైన 70మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు సైఫాబాద్ డివిజన్ ఏ.సి.పి. ఆర్. సంజయ్‌కుమార్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం సాయంత్రం నాంపల్లి పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ కె. నారాయణరెడ్డి, అదనపు ఇన్‌స్పెక్టర్ కె. మహేష్‌లతోకల్సి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సెల్‌ఫోన్లకు సంబంధించిన వివరాలను విలేకరులకు వెల్లడించారు. గత మూడు నెలల ప్రాంతంలో నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్‌ఫోన్లను పోగొట్టుకున్నవారు,తొందరపాటులో ఫోన్లు పడిపోవడం,చోరీకి గురికావడ ంవంటి కేసులు తమ పోలీస్ స్టేషన్‌కు బాధితులువచ్చి ఫిర్యాదు చేయడం జరిగిందని ఏ.సి.పి. తెలిపారు. నాంపల్లి పోలీసులు పోగొట్టుకున్న,చోరికి గురిఅయిన సెల్‌ఫోన్లమీద ప్రత్యేక నిఘా ఉంచి,సిఈఐఆర్ పోర్టల్‌ద్వారా తమ పోలీసు టెక్నికల్ సిబ్బంది ,సి.సి.కెమెరాల సర్వేలియన్స్‌లపై ప్రత్యేక నిఘా ఉంచి, విచారణను చేపట్టి,ఏట్టకేలకు తమ పోలీసులు ఏకంగా 70 ఫోన్లను పలు సెల్‌ఫోన్ల దుకాణాదారులనుంచి రికవరీ చేసినట్లు ఏ.సి.పి. తెలిపారు. తమ పోలీసులు రికవరీ చేసిన సెల్‌ఫోన్లు రూ.11లక్షల విలువైందని, రికవరీ చేసిన సెల్‌ఫోన్లను సంబంధింత సెల్‌ఫోన్ల యాజమానులకు అందజేస్తామని, అందుకు వారు సెల్‌ఫోన్ కొనుగోలు డాక్యుమెంట్లను తమ పోలీసులకు చూయించి, తమ సెల్‌ఫోన్లను తీసుకోవచ్చున్నారు. ఈ సమావేశంలో ఇన్‌స్పెక్టర్ కె. నారాయణరెడ్డి, అదనపు ఇన్‌స్పెక్టర్ కె. మహేష్,ఎస్.ఐ.లు,క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# అపోలో క్యాన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో ఫ్లాష్‌మాబ్‌తో బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించేందుకు అపోలో క్యాన్సర్ హాస్పిటల్ క్యూర్ ఫౌండేషన్ సంయుక్తంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. బంజారాహిల్స్‌లోని జివికె వన్ మాల్‌లో శుక్రవారం నిర్వహించిన ఫ్లాష్‌మాబ్ అందరి దృష్టిని ఆకర్షించింది. "చెక్. కేర్. క్యాన్సర్‌పై " అనే థీమ్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమం మహిళల్లో ముందస్తు పరీక్షల ప్రాధాన్యాన్ని తెలియజేసింది. అపోలో క్యాన్సర్ సెంటర్ వైద్య విద్యార్థులు, డాక్టర్లు, నర్సులు పాల్గొన్న ఈ ప్రదర్శన మాల్‌ను సందడి వాతావరణంగా మార్చింది. సినీ నటులు పాల్గొనడంతో ఈ కార్యక్రమానికి మరింత ఆకర్షణ లభించింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన నటి అతిథి గౌరవంగా పాల్గొన్న నటుడు డా. భారత రెడ్డి అవగాహన కార్యక్రమాల అవసరాన్ని హైలైట్ చేశారు. ఈ సందర్భంగా అపోలో క్యాన్సర్ సెంటర్స్ డైరెక్టర్, క్యూర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డా. పి. విజయ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ, "క్యాన్సర్‌పై ఉన్న భయాలను, అపోహలను తొలగించేందుకు ప్రజల్లోకి వచ్చి ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాలు చేస్తాం. మహిళలు క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోవడం ఎంతో ముఖ్యం. ముందస్తు గుర్తింపు ప్రాణాలు కాపాడుతుందిని తెలిపారు. ప్రముఖ షాపింగ్ గమ్యస్థానం అయిన జివికె వన్ మాల్‌ను ఎక్కువ మందికి చేరువ కావడానికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు చెప్పారు. మాల్‌కు వచ్చిన సందర్శకులకు బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణాలు, నివారణ సూచనలు ఉన్న బుక్‌మార్క్‌లు పంపిణీ చేశారు. ఈ ఫ్లాష్‌మాబ్‌కు సంబంధించిన ముఖ్య క్షణాల వీడియోను క్యూర్ ఫౌండేషన్ అధికారిక యూట్యూబ్, ఫేస్‌బుక్ పేజీల్లో త్వరలో విడుదల చేయినట్లు తెలిపారు

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా

ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# బీసీ రిజర్వేషన్లకై ఓయూలో ధర్మ దీక్ష

● దీక్షలకు హాజరైన మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ● కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్ ● బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు ● బాధ్యత వహించిన డాక్టర్ దేశగాని సాంబశివ గౌడ్ ● కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నిజ్జేన రమేష్ ● ధర్మ దీక్షను ప్రారంభించిన బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య




హైదరాబాద్, మేజర్ న్యూస్ : ముఖ్య అతిథులు గా రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీ హరి హాజరై మాట్లాడుతు రాహుల్ గాంధీ చట్ట సభలలో బీసీ లకు 42% రిజర్వేషన్ లు ఇవ్వాలని భారత దేశం మొత్తం పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకొని బీసి ల చట్ట సభ లలో రిజర్వేషన్ లు ఇవ్వాలని నిర్ణయం జరిగింది అందుకే కాంగ్రెస్ రిజర్వేషన్ లు ఇచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు కేంద్రం లో ఉన్న బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్ లో రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్ లో చేర్చాలని రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో ఆమోదం తెలిపిందని కోర్టు లో రిజర్వేషన్ కేస్ వేసి అడ్డు కోవడం సిగ్గు చెటని అన్నారు 42% రిజర్వేషన్ లు సాధించే కాంగ్రెస్ కట్టు బడి ఉంది అవసరం అయితే బీసీ ప్రజలతో భారీ ఉద్యమం కు సిద్దంగా ఉన్నామని అన్నారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యా హాజరై మాట్లాడుతు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు చేసే పోరాటం న్యాయం ఉందని అందుకే మేము కాలేజీ కి వచ్చామని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు 42% రిజర్వేషన్ ల కోసం మాట ఇచ్చాము కట్టు బడి ఉన్నామని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతు బీసీ రిజర్వేషన్ లు సాధించే వరకు ఉద్యమం ఆగదని అన్నారు యూనివర్సిటీ ల విద్యార్థుల తో భారీ ఉద్యమం ను నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. బీసీ జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడు తు బీసీ ల రిజర్వేషన్ ల కోసం భారీ ఎత్తున కార్యాచరణ ఉందని అన్నారు రాష్ట్రం లో కాంగ్రెస్, కేంద్రం లో బీజేపీ రెండు ప్రభుత్వం లు బీసీ లై ప్రేమ ఉంటే వెంటనే ఇవ్వాలని లేకపోతే ఉద్యమం లు చేస్తామని అన్నారు. గౌరవ అతిథులు గా జస్టిస్ ఈ శ్వరయ్య మాట్లాడుతూ మొదటి నుండి నేను రిజర్వేషన్ లను రాజ్యాంగం లో 9 వ షెడ్యూల్ లో చేర్చాలని అన్నారు, చిరంజీవులు హాజరై మాట్లాడుతూ రాజకీయ నాయకులను నమ్మ లేము విద్యార్థులుగా రిజర్వేషన్ లకోసం ఉద్యమం చేయాలనీ అన్నారు డా: విశారద న్ హాజరై మాట్లాడు తు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని మనం రాష్ట్ర ప్రభుత్వం పై ఉద్యమం చేయాలనీ విద్యార్థులు యూనివర్సిటీ లలో తెలంగాణ కోసం కొట్లాడారు ఇప్పుడు మన హక్కుల కోసం పోరాడాలని అన్నారు. టీజెస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం హాజరై మాట్లాడు తు 42% బీసీ రిజర్వేషన్ ల కోసం అందరం కలిసి కొట్లాడాలని కేంద్రం వెంటనే 9వ షెడ్యూల్ లో చేర్చాలని అన్నారు. మాజీ రాజ్య సభ సభ్యులు హాజరై వి. హన్మంత్ రావ్ మాట్లాడుతు రాష్ట్రంలో ఉద్యమంలు కాదు త్వరలో ఢిల్లీ లో భారీ ఉద్యమం చేద్దామని మనం అందరం ఢిల్లీ కి వెళదామని అన్నారు బీసీ రిజర్వేషన్ లు సాధించే వరకు ఊరుకోమని అన్నారు ఈ దీక్ష కు ప్రొఫెసర్ రామయ్య శాపర్డ్ మద్దత్తు తెలిపారు ధర్మ దీక్షను చేస్తున్న విద్యార్థుల కు నిమ్మ రసం ఇచ్చి విరమీ0ప చేశారు బీసీ కళమండలి జాతీయ అధ్యక్షులు రామలింగంకళాబృందంతో పాటలో ఊర్రుతలుంగించారు. దీక్ష లో పాల్గొన్న విద్యార్థి నాయకులు వట్టి కూటి రామారావు గౌడ్ అల్లుడు జగన్ ముదిరాజ్, మాలిగ లింగ స్వామి,శివరాత్రి ప్రశాంత్,రెడ్డి శ్రీనివాస్ బొల్లెపల్లి స్వామి గౌడ్, మాసం పల్లి అరుణ్ కుమార్, నక్క శ్రీశైలం యాదవ్,బైరు నాగరాజు గౌడ్, అవార్ వేణు, బొమ్మ హన్మంత్రావ్ కేతురి వెంకటేష్, రాస వెంకట్ ముదిరాజ్, %= ా% మూర్తి పార్ట్ టైమ్ %ూజ% లు జులు నగేష్, కృష్ణ కిషోర్, సోమేశ్, %ా% నాగేశ్వరావు, జంపాలా రాజేష్, జన సేన విద్యార్థి సంగం అధ్యక్షులు సంపత్ నాయక్, ఆర్ ఎల్ శంకర్, పల్స అంజనీయులు కొమ్మనబోయిన సైదులు యాదవ్,రమేష్ యాదవ్ బీమ్ రావు నాయక్ వెంకట్ నాయి, రాజు యాదవ్, మద్దత్తుగా టీపీసీసీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాదు సత్యం గౌడ్,ఐయిల్ వెంకన్న, ఒడ్డెర సంగం జాతీయ అధ్యక్షులు పీట్ల శ్రీధర్, కోలా జనార్ధన్, దుర్గయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలి

## మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతా రెడ్డి

### బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో బొబ్బ నవతా రెడ్డి సమావేశం





చందానగర్,మేజర్ న్యూస్ : రాబోయే కాలంలో శేరిలింగంపల్లి లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయాలని మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి అన్నారు.ఆదివారం ఆమె బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా విద్యానగర్ లో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బొబ్బ నవత రెడ్డికి పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. మాట్లాడుతూ ఆదివారం కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా పార్టీ నాయకులు,కార్యకర్తలు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ సామ వెంకట్ రెడ్డి,కోమ ండ్ల శ్రీనివాస్ రెడ్డి ,మల్లికార్జున్ శర్మ,పురుషోత్తం యాదవ్,పార్నంది శ్రీకాంత్, మల్లారెడ్డి సంగారెడ్డి, శ్రీకాంత్,వెంకట్ రెడ్డి,ప్రకాష్,రాజన్న,రమేష్, రామకృష్ణ గౌడ్,అల్లావుద్దీన్,శ్రీనివాస్ గౌడ్,భిక్షపతి, సలీం,గౌస్,చందర్ రావు, అనంత రెడ్డి, సంతోష్, ప్రమోద్,గిరి, అఫ్సర్, చిన్న,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో 13 మంది పోలీసు అధికార-సిబ్బంది పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న నగర పోలీస్ కమిషనర్




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః హైదరాబాద్ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో శుక్రవారం 13 మంది పోలీసు అధికార,సిబ్బంది పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. పదవి విరమణ చేసిన వారిలో ఐదుగురు ఎస్.ఐ.లు,ఏడుగురు ఏ.ఎస్.ఐ.లు,ఒ కరు హెడ్ కానిస్టేబుల్లు ఉన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ పాల్గొని,పదవీ విరమణ చేసిన వారిని శాలువాకప్పి ఘన ంగా సత్కరించి, శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ పదవీ విరమణ పొందుతున్న అందరికి తన తరపున, నగర సిటీ పోలీస్ తరపున ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు తెలంగాణ ఉధ్యమ సమయంలో, కొవిడ్ సమస్యలు,ఇతర క్లిష్ట పరిస్థితుల్లో ఎంతో కృషి చేశారని,మన రాష్ట్రం ప్రశాంతంగా ఉందని,అందుకు నేనే ఎంతో గర్వపడుతున్నాన్నారు. 35నుంచి 42 సంవత్స రాలపాటు పోలీసు శాఖకు సేవలు అదించారని,పదవీ విరమణ తర్వాత మీ సెకండ్ ఇ న్నింగ్స్లో మీరందరూ బాగుండాలని, కుటుంబ సభ్యులతోకల్సి సమయంను కేటాయించి సంతోషం గా ఉండాలన్నారు. మీకు ఇప్పటివరకు సహకరిం చిన మీ కుటుంబ సభ్యులందరికి, ధన్యవాదాలని, మీరు పదవీ విరమణ చేశారని,మీ ఆరోగ్య స్థోమతను బట్టి, ప్రతి నిత్యం మీ కుటుంబంకోసం ఏదో ఒకటి చేస్తూ ఉండాలన్నారు. ప్రతి రోజు ఏదో ఒక పని చేయడంవల్ల మీరు ఆరోగ్యంగా ఉంటారని,కుటుంబ సభ్యులకు సూచిస్తూ,పదవీ విరమణ పొందిన వారితో మనసుకు బాధ కలిగించేవిధంగా ప్రవర్తించవద్దని, నేడు పదవీ విరమణ పొందుతున్న వారందరూ చాలా ఆరోగ్య ంగా కనిపిస్తోందన్నారు. పదవీ విరమణ తర్వాత వచ్చిన డబ్బులను సక్రమమైన పద్ధతిలో,ఏలాంటి మోసాలకు గురికాకుండా ప్రభుత్వ సంస్థలైన బ్యాంకులు,పోస్టాఫీసుల్లో పెట్టుబడులు పెట్టండని,ఏవరైనా పది రేట్లు లాభం వస్తుందని చెప్పినట్లయితే మోసపోవద్దు అని ఆయన హితవు పలికారు. ఆ భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, మిగిలిన శేష జీవితం మీ కుటుంబంతో సంతోషంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తఫ్సేర్ ఇక్బాల్, జాయింట్ సి.పి. జె. పరిమళ హానా నూతన్,హైదరాబాద్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శంకర్రెడ్డి,ఇతర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ హత్యా కేసును ఛేధించిన టోలిచౌకి పోలీసులు




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః టోలిచౌకీ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన మర్డర్ కేసును టోలిచౌకీ పోలీసులు కేవలం 24 గంటల్లోనే ఛేధించి,నిందితుడిని శుక్రవారం చాకచక్యంగా వ్యవహారించి అరెస్టు చేశారు. ఈ హత్యకు సంబంధించిన పూర్తి వివరాలను శుక్రవారం టోలిచౌకీ పోలీస్ స్టేషన్లో ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్ ప్రత్యేకంగా ఇన్స్పెక్టర్ ఎల్. రమేష్ నాయక్,అదనపు ఇన్స్పెక్టర్,ఎస్.ఐ.లతోకల్సి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. హకీంపేట్ సనా హోటల్ ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ మహ్మద్ ముజామిల్ (25), ఈనెల 30వ తేదిన ఉదయం 9.00 గంటలకు మృతుడి తమ్ముడు షేఖ్ ముజాఫర్ తమ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తన అన్న టోలిచౌకీలోని ఎస్.ఎస్. ఫంక్షన్ హాల్ ప్రాంతంలో తీవ్ర గాయాలకు గురిఅయి పడి ఉన్నాడని, అప్పటికే మృతి చెందినట్లు తమ పోలీసుల విచారణలో తేలింది. ఈ కేసును సవాల్ తీసుకున్న తమ పోలీసులు సంఘటన స్థలంలోఉన్న సి.సి.కెమెరాల ఫుటేజీలపై పూర్తి దృష్టిని కేంద్రీకరించి, సాక్ష్యాల ఆధారాలను సేకరించి, విచారణను ముమ్మరం చేయగా, చాంద్రాయణ్గుట్ట ముస్తఫా కాలనీకి చెందిన నిందితుడు మహ్మద్ ఇషాఖ్ (26)యే, ఆటో డ్రైవర్ను హత్యచేసినట్లు నిందితుడు పోలీసు విచారణలో ఒప్పుకోవడంతో,తమ పోలీసులు అరెస్టు చేసి, నిందితుడిని మేజిస్ట్రేట్వద్ద హాజరు పరిచి, రిమాండ్కు తరలించినట్లు ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్ తెలిపారు.ఈ కేసును ఛేధించడంలో ఎంతో కీలక పాత్రను పోషించిన ఇన్స్పెక్టర్ ఎల్. రమేష్ నాయక్,ఎస్.ఐ.లు ఎం. సతీష్కుమార్,జి. రాఘవేంద్ర,ఎం. రాజేందర్రెడ్డి, ఎస్. రవికుమార్,టోలిచౌకీ క్రైమ్ పోలీసులను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఏ.సి.పి. తెలిపారు. ఈ కేసును నమోదు చేసుకుని ఇన్స్పెక్టర్ ఎల్. రమేష్ నాయక్ ధర్యాప్తు చేస్తున్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బి.జె.పి. అభ్యర్థి లంకల దీపక్రెడ్డి ఘన విజయం సాధించడం తథ్యం-బండారి రాధిక



సిటీ బ్యూరో, మేజర్ న్యూస్ః జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో బి.జె.పి. అభ్యర్థి లంకల దీపక్రెడ్డి ఘన విజయం సాధించడం తథ్యమని,నియోజక వర్గం ప్రజలు ఈసారి బి.జె.పి. పార్టీపట్ల ఎంతో నమ్మకం ఉంచి,తమ పార్టీ అభ్యర్థికే ఓటువేసి భారీ మెజారిటీతో గెలిపించడం ఖాయమని బి.జె.పి. గోల్కొండ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారి రాధిక ధీమాను వ్యక్తం చేశారు. శుక్రవారం అబిడ్స్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బండారి రాధిక మాట్లాడుతూ గతంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి గెలుపొందిన ఏమ్మెల్యేలు స్థానిక ప్రజల సమస్యలను ఏమాత్రం పట్టించుకోలే దని,అందుకే ఈసారి నియోజకవర్గం ప్రజలు బి.జె.పి.వైపు మొగ్గుచూపుతుండడంతో, ఈసారి తప్పకుండా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బి.జె.పి. అభ్యర్థి లంకల దీపక్రెడ్డి విజయం ఖాయమని ఆమె జోస్యం పలికారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే,కాంగ్రెస్ పార్టీ ఆకస్మాత్తుగా ఎన్నికల కోడ్ను ఉల్లంఘించి, అఘుమేఘాలమీద క్రికెటర్ అబహరుద్దీన్ను రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించిందని,అయినా స్థానిక ప్రజలు అజరుద్దీన్మీద ఏమాత్రం భరోసాలేదని,ఆయన ఛారిష్మా ఏమాత్రం నియోజకవర్గం ఓటర్లమీద పడదని,ఈసారి ఆరు, నూరైనా బి.జె.పి. అభ్యర్థి లంకల దీపక్రెడ్డియే ఘన విజయం సాధించడం తథ్యమని బండారు రాధిక జోస్యం పలికారు.